RNI NO. TELTEL/2022/83470
manasakshi.in

# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి



ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల



పరువు నష్టం కేసులో
## రాహుల్‌కు ఊరట
బెయిల్ మంజూరు చేసిన కర్నాటక కోర్టు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :261 | శనివారం 08 జూన్ 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



# ఎమ్మెల్సీ గా మల్లన్న విజయం

రెండో ప్రాధాన్యత లో 18 వేల మెజార్టీతో గెలుపు.

హోరా హోరీగా పోరాడిన బి ఆర్ఎస్ , కాంగ్రెస్.

మూడు రోజుల ఉత్కంఠకు తెర.

**నల్లగొండ ,జూన్ 7. మనసాక్షి.**

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యతలో మల్లన్నకు మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లు ఎలిమినేషన్ ప్రకారం కౌంటింగ్ చేయగా తీన్మార్ మల్లన్న 18 వేలఓట్ల ఆధిక్యతతో సమీప ప్రత్యర్థి బీ ఆర్ఎస్ కు చెందిన రాకేష్ రెడ్డి పై గెలుపొందారు.

రాత్రి నుండి కొనసాగుతున్న ఎలిమినేషన్ ప్రక్రియ.. ఇప్పటి వరకు రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో 48 మంది అభ్యర్థులు ఎలిమినేషన్ కాగా 100 లోపు ఓట్లు వచ్చిన అభ్యర్థులు 26 మంది, వెయ్యిలోపు ఓట్లు వచ్చిన అభ్యర్థులు 20 మంది , మరో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులకు దుర్గాప్రసాద్ 1947 బక్క జడ్సన్ 2057 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. వీరందరి ఎలిమినేషన్ ప్రక్రియ పూర్తి కాగా స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ గౌడ్ సాధించిన 29,697 ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్ షేర్ చేశారు. 48 మంది అభ్యర్థుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు పోటాపోటీగా ఓట్లు షేర్ అయ్యాయి.

అనంతరం బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ఓట్లు లెక్కించడంతో మల్లన్నకు సుమారుగా 18 ఓట్లు రావడంతో ఆయన మేజిక్ ఫిగర్ చేరుకున్నారు . తీన్మార్ మల్లన్న విజయంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.




## 21 వరకు కవిత జ్యూడిషయల్ కస్టడీ పొడిగింపు

## డేటింగ్ యాప్‌తో యువకులకు మస్కా

డేటింగ్ యాప్‌తో యువకులకు మస్కా

పబ్ యజమానులతో కలసి యువతుల మోసం

ఓ యువకుడికి గంటలో 40 వేల బిల్లు వేయించి పరార్




# ప్రజావాణి పునఃప్రారంభం

### అర్జీలు ఇచ్చిపేందుకు వచ్చన జనం

**హైదరాబాద్,మనసాక్షి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం పునః ప్రారంభమైంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ వల్ల తాత్కాలికంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే గురువారంతో ఎలక్షన్ కోడ్ ముగియడంతో నేటి నుంచి ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ చిన్నారెడ్డి తెలిపారు.గతంలో వలే మంగళ, శుక్రవారాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రభుత్వ దృష్టి తీసుకురవాచ్చన్నారు. ప్రజావాణిలో వచ్చిన వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కారాలు చూపాలని అధికారులకు

ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కాగా, ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ప్రతిరోజూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.




## యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్
# పునరుద్ధరణ పనులు

ప్రతి పనికి నిర్దిష్ట సమయం నిర్దేశించుకోవాలి

డ్యామ్ సెఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారేజ్ పునరుద్ధరణ

బ్యారేజ్ వల్ల వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు

నిర్మాణ సంస్థలకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం


అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలన

94 వేల కోట్లతో కట్టినా పనికిరాకుండా పోయిందన్న ఉత్తమ్




## కీలక వడ్డీరెట్లు యధాతథం

ఆర్‌బిఐ పరపతి విధానం ప్రకటించిన శక్తికాంత్ దాస్



**ముంబై,మనసాక్షి:** కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యధాత థంగా ఉంచింది . వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు. రెపోరేటు 6.5 శాతంగానే కొనసాగనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. ద్రవ్య పరపతి కమిటీ వివరాలను ఆయన వెల్లడిస్తూ.. ఆర్థిక వృద్ధి రేటు మెరుగ్గా ఉన్న కారణంగా.. ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందన్నారు. గడిచిన కొన్నాళ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక సంక్షోభం వస్తూనే ఉన్నదని, కానీ భారతీయ ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులతో ఉందని, ఇలాంటి అస్థిర వాతావరణంలో చాలా అప్రమత్తంగా ఉండాలని దాస్ పేర్కొన్నారు.రెపో రేటును 6.5 శాతం వద్దే ఉంచామని, గతంలో 2023లో చివరిసారి రెపో రేటును మార్చినట్లు

తెలుస్తోంది. రెపో రేటును యధాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఉన్నారు.




ఎన్‌డీఏ అంటేనే
# సుపరిపాలన

భారత్ స్ఫూర్తిని నిలిపిన కూటమి ఇది

ఇది విజయవంతమైన భాగస్వామ్యం

పేదల సంక్షేమమే మనందరి కర్తవ్యం

ఎన్‌డిఏ భేటీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన

మనసాక్షి కార్టూన్..!




## ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష

ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి

ఎల్ఆర్ఎస్ క్లియర్ చేయాలని నిర్ణయం

వివిధ శాఖాధికారులతో భట్టి సమీక్ష




## 12న సిఎంగా చంద్రబాబు ప్రమాణం

ఏర్పాట్లను పరిశీలించిన అచ్చన్నాయుడు



**అమరావతి,మనసాక్షి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి భారీ విజయంతో ఈనెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. మెదట జూన్ 9న ప్రమాణ స్వీకారం ఉంటుందని వార్తలు వచ్చినప్పటికీ ఆరోజున మోడీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనుండడంతో తేదీని మార్చాల్సి వచ్చింది.మంగళగిరి ఎయిమ్స్ సమీపంలో సభ నిర్వహిస్తే అందరికీ అనువుగా ఉంటుందని అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ముఖ్య నేతలతో కలిసి ఇవాళ స్థల పరిశీలన చేయనున్నారు. కార్యక్రమానికి మోడీ కూడా హాజరుకానున్న నేపథ్యంలో హైవే పక్కనే స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు టీడీపీ నేతలు చెప్తున్నారు. మరికాసేపట్లో టీడీపీ బృందంతో కలిసి ఆ ప్రాంతాన్ని అచ్చెన్నాయుడు పరిశీలించనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచీ పెద్దఎత్తున అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రముఖులు పాల్గొంటున్న నేపథ్యంలో భారీ స్థాయిలో ఏర్పాట్లను చేయనున్నారు.

# ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్:** ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ నెల 8 నుంచి ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానుంది. పదవీ విరమణకు 3 ఏండ్ల లోపు ఉన్న వారికి తప్పనిసరి బదిలీ నుంచి మినహాయింపు ఇవ్వనున్నారు. మల్టీ జోన్ 1లో శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు, మల్టీ జోన్ 2లో రేపట్నుంచి ఈ నెల 30 వరకు బదిలీలు, పదోన్నతులు చేపట్టనున్నారు. కోర్టు కేసులతో గతంలో ఎక్కడ ప్రక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది. టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ జరగనుంది.

# 21 వరకు కవిత జ్యూడిషయల్ కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు జ్యుడీషియల్ కస్టడీ కోరుతూ శుక్రవారం సీబీఐ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దీంతో మరోసారి కవితకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 21 వరకు రౌస్ అవెన్యూ కోర్టు కవితకు కస్టడీని పొడిగించింది. తదుపరి విచారణను జూన్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అదే రోజు సీబీఐ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌజ్ అవెన్యూ కోర్టు విచారణ జరపనున్నది. సీబీఐ కేసులో కవితపై దాఖలైన చార్జిషీట్‌ను కోర్టు విచారణకు తీసుకున్నది. తాను చదువుకోవడానికి కొత్తగా 9 పుస్తకాలు కావాలని కోర్టును కవిత కోరింది. కవిత అభ్యర్థనను రౌస్ అవెన్యూ కోర్టు అంగీకరించింది.

## పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట

**బెంగళూరు:** 'పరువునష్టం కలిగించే' ప్రకటనలు వేయించినందుకు బిజెపి కర్నాటక శాఖ దాఖలు చేసిన కేసు సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెంగళూరులోని ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచురించిన ప్రకటనల్లో రాష్ట్రంలోని అప్పటి బిజెపి ప్రభుత్వం తన 2019- 2023 పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. పరువునష్టం కేసు సందర్భంగా కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఈ నెల 1న కోర్టుకు హాజరైనప్పుడు వారికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 7న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాలని రాహుల్ గాంధీని న్యాయమూర్తి కెఎన్ శివకుమార్ ఆ రోజు ఆదేశించారు. గత రెండు విచారణలకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరినందుకు రాహుల్ గాంధీ శుక్రవారం క్షమాపణ తెలియజేశారు. కోర్టు ఆయన క్షమాపణను అంగీకరించి రూ. 75 లక్షల ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీతో పాటు సిద్ధరామయ్య, శివకుమార్ కూడా కోర్టుకు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కర్నాటకలోని అన్ని ప్రధాన స్రవంతి దినపత్రికల్లో నిరుడు మే 5న నిందితులు 'అవినీతి రేటు కార్డు', '40 శాతం కమిషన్ సర్కార్' శీర్షిక కింద జారీ చేసిన ప్రకటనల్లో తప్పుడు, నిర్లక్షపూరిత ఆరోపణలు చేశారని నిరుడు జూన్‌లో దాఖలు చేసిన ఫిర్యాదులో బిజెపి ఆరోపించింది. కెపిసిసి అధ్యక్ష హోదాలో శివకుమార్, శాసనసభలో

అప్పటి ప్రతిపక్ష నాయకుని హోదాలో సిద్ధరామయ్య ద్వారా కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) ఆ ప్రకటనలు జారీ చేసిందని బిజెపి తన ఫిర్యాదులో ఆరోపించింది. రాహుల్ గాంధీ ఆ 'పరువునష్టం కలిగించే ప్రకటన'ను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో పొందుపరిచారని బిజెపి పేర్కొన్నది. రాహుల్ గాంధీ స్వయంగా కోర్టు ముందు హాజరైన తరువాత బిజెపి 'ఎక్స్' పోస్ట్‌లో వ్యాఖ్యానిస్తూ, 'నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్‌పై విడుదలైన నిందితుడు రాహుల్ గాంధీ ! నమ్మ బెంగళూరుకు మీకు స్వాగతం. కర్నాటకలోని మా నేతలపై మీరు ఉపయోగించిన, ఇప్పటి వరకు మీరు రుజువు చేయలేకపోయిన తప్పుదారి పట్టించే, పరువునష్టం పూర్వక ప్రకటనలకు సంబంధించి భారతీయ చట్టాల పరిణామాలను అనుభవించేందుకు మీకు స్వాగతం పలుకుతున్నాం' అని పేర్కొన్నది.

## డేటింగ్ యాప్‌తో యువకులకు మస్కా



**హైదరాబాద్:** డేటింగ్ యాప్‌తో పరిచయం పెంచుకుని నయా మోసాలకు తెగబడుతున్నారు. ఇదంతా యువతి, పబ్ యజమానులు కలిసి ఆడుతున్న నాటకంగా గుర్తించారు. ఓ డేటింగ్ యాప్‌లో పరిచయమవుతున్న యువతులు.. హైటెక్ సిటీలోని ఓ పబ్‌కి యువకులను తీసుకెళ్లి వేలకువేలు బిల్లు చేసి ఉడాయిస్తున్నారు. ఇలా యువ బిజినెస్ మేన్‌కు తగులుకున్న రితిక అనే యువతి గంటలో రూ.40 వేల బిల్లు చేసి కనిపించకుండా జారుకుంది. ఆ పబ్ వాళ్లు ఆ డబ్బంతా కట్టాలంటూ యువకులపై ఒత్తిడి తెస్తున్నారు?! ఇప్పటివరకూ 8మంది బాధితులు వెలుగులోకి వచ్చారు..! టిండర్, బంబుల్ అనే డేటింగ్ స్కాం నగరంలో వెలుగుచూసింది. ఈ యాప్ ద్వారా పరిచయమవుతున్న యువతులు.. వెంటనే కలుద్దాం అంటూ.. వాట్సాప్ ద్వారా యువకులకు మెసేజ్ పెడుతున్నారు. ఆ యువకులను హైటెక్ సిటీలోని ఓ పబ్‌కి తీసుకెళుతున్నారు. ఆ పబ్‌లో ఖరీదైన మద్యం, ఇతర ఆహార పదార్థాలు ఆర్డర్ చేసి యువతులు కనిపించకుండా నెమ్మదిగా జారుకుంటున్నారు. గంటలో రూ.40 వేల బిల్లు చూసి యువకులు ఖంగుతింటున్నారు. ఆ డబ్బంతా కట్టాలంటూ పబ్ నిర్వాహకులు ఆ యువకులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పటికి 8మంది బాధితులుగా మారినట్లు తెలుస్తుంది. అయితే పబ్ నిర్వాహకులు, యువతులు కలిసి ఈ స్కాంకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. తాము కూడా బాధితులమేనంటూ పలువురు ముందుకు వస్తున్నారు. దీనిపై ఇప్పటి వరకూ పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

# యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్ పునరుద్ధరణ పనులు

**కరీంనగర్:** కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బ తిన్న చోట్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలనకు మంత్రి ఉత్తమ్ వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వల్ల కాళేశ్వరంపై రివ్యూ జరగలేదు. భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది. రూ.94 వేల కోట్లు అప్పు చేసి కట్టిన ప్రాజెక్టు కుంగిపోతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీని సంప్రదించి పరిశీలన చేయమని కోరాం. నిపుణుల కమిటీ కొన్ని సూచనలు చేసింది. మేడిగడ్డ కుంగిన వెంటనే గేట్లు ఎత్తి ఉంటే ఇంత డ్యామేజీ జరిగేది కాదని తేల్చింది. దెబ్బతిన్న చోట్ల కొన్ని రిపేర్లు చేసి అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల మూడు బ్యారేజీల గేట్లు ఎత్తిపెట్టాలని చెప్పింది. ఆ పనుల పరిశీలన చేయడానికి వచ్చా. మేడిగడ్డ, అన్నారం వద్ద పనులు వేగంగా జరుగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో వేగవంతం చేయాలని చెప్పాం. వర్షాలకు ముందే పనులు పూర్తి కావాలని నిర్మాణ సంస్థలను ఆదేశించాం. తుమ్మడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మిస్తాం అని ఉత్తమ్ చెప్పారు. రిపేర్లు చేసినా బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందే నన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరంలోని బ్యారేజీలను పరిశీలించిన ఉత్తమ్.. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలు ఇచ్చే వరకు గేట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. కేసీఆరేమో నీళ్లు స్టోరేజ్ చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు.. ఎన్డీఎస్ఏ వద్దంటోందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు ఉత్తమ్. సుందిళ్లలో నవయుగ కంపెనీ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని నవయుగ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించామన్నారు. కాంట్రాక్టు నిర్మాణ సంస్థల ఖర్చుతోనే ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తి పోయవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగిందన్నారు. పాలమూరు రంగారెడ్డికి 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరాకు నీళ్ళియ్యలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రివ్యూ చేయలేదన్నారు ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది.. 90వేల కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫలితాలు చూసిన తర్వాత కేసిఆర్ గురించి మాట్లాడుకోడం వేస్ట్ అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీళ్లు వచ్చే ప్రాజెక్ట్ చేపట్టడతామని చెప్పారు. సుందిళ్ళ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదారు ఏజెన్సీలను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు బ్యారేజ్ ల సందర్శనలో భాగంగా శుక్రవారం తొలుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన సుందిళ్ల

(పార్వతి) బ్యారేజ్ ను సందర్శించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను ఆసాంతం మంత్రి పరిశీలించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అవసరమైన మేర అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు.

# ఎన్‌డీఏ అంటేనే సుపరిపాలన

**న్యూఢిల్లీ:** ఎన్డీయే అంటేనే సుపరిపాలన. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. మనది అత్యంత విజయవంతమైన భాగస్వామ్యం' అని నరేంద్రమోదీ అన్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం దిల్లీలో శుక్రవారం జరిగింది. ఇందులో తమ లోక్‌సభా పక్ష నేతగా మోదీని ఎన్డీయే నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడుసార్లు ఐదేళ్లు పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. దేశం కోసం నిబద్ధత కలిగిన బృందం ఇది. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు. ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే సంఖ్యాబలం అవసరం. దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతం కావాలి. కూటమిలో పరస్పర విశ్వాసమే ప్రధానం. అన్ని అంశాల్లో ఏకగ్రీవ నిర్ణయాలే లక్ష్యం' అని మోదీ అన్నారు. ఇక ఔఆం అంటే 'న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా' అని కొత్త అర్థం చెప్పారు. దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. కర్ణాటక, తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు అండగా నిలిచారు. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. కేరళలోనూ మా కార్యకర్తలు ఎన్నో బలిదానాలు చేశారు. తొలిసారి అక్కడి నుంచి మా ప్రతినిధి సభలో అడుగుపెడుతున్నారు. అరుణాచల్, సిక్కింలో క్లీన్‌స్వీప్ చేశాం. ఏపీ ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టిందని మోదీ కొనియాడారు. ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించింది. అయినా కూడా విపక్షాలు మన విజయాన్ని తిరస్కరించేందుకు ప్రయత్నించాయి. మనం ఓడిపోయామని చిత్రీకరించాలని చూశాయి. కానీ, మనకు ఓటమి లేదని దేశ ప్రజలకు తెలుసు. ఎన్నికల ముందు ఈవీఎంలను కొందరు సందేహించారు. ఫలితాల తర్వాత అవన్నీ పటాపంచలయ్యాయి. ఇకనైనా విపక్షాలు పార్లమెంట్‌లోకి వచ్చి చర్చల్లో పాల్గొంటాయని భావిస్తున్నానని మోదీ చురకలంటించారు.



### రాష్ట్రపతి ముర్ముతో మోదీ భేటీ

న్యూఢిల్లీ: ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. వరుసగా మూడోసారి ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఎన్‌డిఎ భేటీ తరవాత శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మోడీ కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తనను లోక్ సభ పక్షనేతగా ఎన్డీయే మిత్రపక్షాలు ఎన్నుకున్న తీర్మానాన్ని రాష్ట్రపతికి అందజేశారు. మోదీ వెంట ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు ఉన్నారు. తమ కూటమికి మద్దతు ఇస్తోన్న పార్టీల లేఖలు, కొత్తగా ఎంపికైన మొత్తం ఎంపీల జాబితాను రాష్ట్రపతికి మోదీ అందించారు. ఈ క్రమంలో కేంద్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మోదీని రాష్ట్రపతి ఆహ్వానించారు. మోదీకి రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఓ జ్ఞాపికను బహూకరించారు. దేశానికి మరింత సేవ చేయాలని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని.. దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తామని మోదీ అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతిచ్చే ఎంపీల జాబితాను రాష్ట్రపతికి అందించామని.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరినట్లు చెప్పారు. ఈ నెల 9న ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు రాష్ట్రపతికి తెలియజేశామని వెల్లడించారు. ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఎన్డీయే కూటమి నేతలు శుక్రవారం ఉదయం కీలక సమావేశం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్,ఏక్‌నాథ్ షిండే, చిరాగ్ పాశ్వాన్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ ఎన్డీయే పక్షనేతగా మోదీని ప్రతిపాదించగా ఎంపీలంతా ఆమోదించారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి ప్రధానిగా ఈ నెల 9న కర్తవ్యపథ్‌లో ప్రమాణం చేయనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు మోదీ బాధ్యతలు చేపట్టేలా ముహూర్తం ఖరారు చేశారు. ఆ రోజు ప్రధానితో పాటు కొందరు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతిచ్చే ఎంపీల జాబితాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు అందజేశామని ప్రధాని మోదీ తెలిపారు. ఆజాదీ కా అమృత్ ఉత్సవాల తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు ఇవి. దేశానికి మరింత సేవ చేయాలని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తాం. ప్రజల ఆకాంక్షల మేరకు మరింత ఉత్సాహంగా పని చేస్తాం. ఇవాళ ఉదయమే ఎన్డీయే నేతలంతా కలిసి చర్చించాం. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కోరాం. ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తామని రాష్ట్రపతికి తెలియజేశాం అని మోదీ తెలిపారు. మోడీ ప్రమాణ స్వీకార ఈ కార్యక్రమానికి రావాలని పలువురు దక్షిణాసియా నేతలకు ఆహ్వానాలు అందాయి. మాల్దీవ్స్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముయిజ్జును కూడా పిలిచారు. మయిజ్జు మోదీకి అభినందనలు కూడా తెలిపారు. ఆయన ఆ ఆహ్వానాన్ని స్వీకరించారు.

గతకొంత కాలంగా మయిజ్జు చైనా దేశానికి అనుకూలంగా పని చేస్తూ.. భారత్ కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు కూడా దూరమవుతున్నట్లు కనిపిస్తుంది.

శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మారిషస్ దేశాల నేతలకు ప్రమాణస్వీకారానికి రావాల్సిందిగా ఆహ్వానాలు అందాయి. ప్రమాణ స్వీకారోత్సవానికి మోదీ ఆయనను ఆహ్వానించినట్లు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే కార్యాలయ మీడియా విభాగం తెలిపింది. విక్రమసింఘే ఆహ్వానాన్ని అంగీకరించారని, ఎన్నికల విజయంపై మోదీకి ఫోన్‌లో అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, నేపాల్ నేత పుష్ప కమల్ దహల్ ప్రచండ కూడా వేడుకకు హాజరు కావాల్సిందిగా కోరారు.

### అద్వానీని కలసి ఆశీర్వాదం తీసుకున్న మోడీ

**న్యూఢిల్లీ,:** ఎన్డీయే లోక్‌సభాపక్ష నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ భాజపా కురువృద్ధుడు ఎల్.కె.అద్వాణీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసిన తర్వాత నేరుగా ఆయన ఇంటికివెళ్లిన మోదీ... వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతున్న విషయాన్ని ఆయనకు స్వయంగా చెప్పారు. ఇద్దరు నేతలూ వివిధ అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. అక్కడి నుంచి పార్టీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి ఇంటికి వెళ్లిన మోదీ..

ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్డీయే కూటమి నేతలతో కలిసి మోదీ మరికాసేపట్లో రాష్ట్రపతి భవన్‌కు చేరుకోనున్నారు. తమ వద్ద ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యా బలం ఉందని చెబుతూ.. అవకాశం ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విజ్ఞప్తి చేయనున్నారు. శుక్రవారం దిల్లీలో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నరేంద్ర మోదీని లోక్‌సభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. తాజా సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 240 స్థానాల్లో విజయం సాధించింది. అయితే, మిత్రపక్షాలతో కలిసి 293 స్థానాలను సొంతం చేసుకొని ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది.

# ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష

**హైదరాబాద్,:** ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి, పొన్న ప్రభాకర్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ ప్రక్రియ ప్రారంభమైందని, సంబంధిత దరఖాస్తులను పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఒఖా దరఖాస్తులు పూర్తిచేయకపోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. పూర్తిగా అర్హత ఉన్న స్థలాలకే ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం అమలు చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఈ పథకం కింద ప్రయోజనం పొందే ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా గత రెండు నెలల ఆర్థిక ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా ఈ ఆర్థిక

సంవత్సరంలోని మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి ఆయా శాఖల్లో పనితీరు మెరుగుపరచుకోవడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఎలాంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ట పరిచి బ్జడెట్ అంచనాలను అందుకోవాలని వివరించారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం భట్టి అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ టాక్స్ విభాగాల్లో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు, వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇల్లు, ఇళ్ల స్థలాలు వాటి పరిస్థితిని సమీక్షించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని

ఆచరణలో పెడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆస్పత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని, వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి దుబ్బాక నుండి యాదగిరిగుట్టకు బస్సు..!

- ప్రజల సద్వినియోగం చేసుకోవాలి డిపో మేనేజర్ సుఖేందర్

**దుబ్బాక, జూన్ 7, మనసాక్షి :**




జూన్ 8 నుండి దుబ్బాక ఆర్టీసీ డిపో నుండి సిద్దిపేట మీదుగా యాదగిరిగుట్ట కు ఉదయం 5 గంటలకు నూతనంగా ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభించడం జరుగుతుందని దుబ్బాక డిపో మేనేజర్ వై. సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇట్టి బస్సు ప్రతి రోజు దుబ్బాక నుండి ఉదయం 5 గంటలకు సిద్దిపేట నుండి ఉదయం 6 గంటలకు 10. 00 గంటలకు మధ్యాహ్నం 2-30 గంటలకు నడపబడును. కావున ఇట్టి సదావకాశాన్ని ప్రయాణికులు (భక్తులు) సద్వినియోగం చేసుకొని దుబ్బాక డిపోను ఆదరించాలని కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలి.

**జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు.**

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, జూన్ 07, మనసాక్షి :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ను త్వరగా పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు ప్రధానోపాధ్యాయులకు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు ఆదేశించారు. షాద్ నగర్ లో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై ఫరూక్ నగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఈనెల 12 వ తేదీ పాఠశాలలు పునః ప్రారంభించే లోగ పాఠశాలల్లో మంచి నీటి సరాఫరా, మరుగుదొడ్ల మరమ్మత్తు పనులు. విద్యుత్ సదుపాయం, మైనర్ రిపేరు వంటి పనులన్ని పూర్తి చేసిన వెంటనే పాఠశాలకు రంగులు చేయాలన్నారు. ఈ పనులు పూర్తి చేయాల్సిన భాద్యత అధికారులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులదేనన్నారు. మండల కేంద్రంలో విద్యార్థుల ఏక రూప దుస్తులు కుడుతున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించి స్టిచ్చింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేప దుతున్న పనులను ఏ రోజుకారోజు ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తూ పనుల్లో నాణ్యత, వేగం పెంచాలన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలలో విద్యార్థులు అడ్మిషన్లు పెరిగేలా కృషి చేయాలని సూచించారు బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం ప్రణాళికబద్ధంగా సాగాలని సూచించారు పాఠ్య పుస్తకాలు ఇప్పటికే మండలానికి చేరుకున్నాయని త్వరలోనే నోట్ బుక్స్ కూడా వస్తాయి అని పాఠ్యపుస్తకాలను నోట్ పుస్తకాలను యూనిఫామ్ లను ప్రతి విద్యార్థికి అందేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించాలని సూచించారు అనంతరం మండలంలోని పలు ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో మండల నోడల్ అధికారులు రసూల్, లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై మహిళా దారుణ హత్య

**నేలకొండపల్లి, జూన్ 7 మన సాక్షి :**



మండల కేంద్రంలోని భైర్నంపల్లి గ్రామంలో నడిరోడ్డుపై మహిళ దారుణ హత్యకు గురి అయింది. వివరాల్లో వెళితే నేలకొండపల్లి, మండల కేంద్రంలోని భైర్నంపల్లి గ్రామంలో బూర సైదమ్మ (45) అనే మహిళను కత్తితో పొడిచి తాను పోడుచుకున్నాడు. మహిళ అక్కడికక్కడే మృతి. చెందింది. పొడిచిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# ఎంపి సురేష్ షట్కర్ కు జర్నలిస్టుల సన్మానం



**కంగ్టి, జూన్ 07, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నూతన ఎంపీ సురేష్ షెట్కార్, సోదరులు నగేష్ షెట్కార్ కి నారాయణఖేడ్ మండల జర్నలిస్టులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు గజమాల వేసి శాలువాలు కప్పి సన్మానంతో శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. నిష్పక్షపాతంగా, నిర్భయంగా వార్తలను ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టుల వృత్తి ఎంతో గొప్పదని ఎంపి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు అమృతం టీవి9, సత్యం, ఎన్టీవీ, వాజీద్, ఐ న్యూస్. మాజర్ ఖాన్, మహా న్యూస్.సయేద్. బిగ్ టీవీ, జావిద్ ఆర్.టీవీ.నిసర్ తదితరులు ఉన్నారు.

# పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ , మన సాక్షి :**



మండలంలోని బాధలాపురంలో బంటు కృష్ణ నివాసంలో నిల్వ ఉన్న ఏడు క్వింటాల పిడిఎస్ బియ్యం ను శు క్రవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న రూరల్ పోలీసులకు సమాచారం అందడంతో బాంటు కృష్ణ నివాసంలో ఉన్న పిడిఎఫ్ బియ్యం పట్టుకున్నారు. ఆ బియ్యంలో తన సొంత అన్న వెంకటేశ్వర్లు నిలువ ఉంచినట్టుగా గుర్తించారు. దాంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# మోడీ ఏక ఛత్రాధిపత్యానికి ఇక చెక్



**న్యూఢిల్లీ:** దేశంలో అప్రతిహత నేతగా, తిరుగులేని నేతగా గణతికెక్కిన నరేంద్ర మోడీ ప్రధానిగా మనుగడ కోసం ఇతరులపై ఆధారపడవలసిన స్థితి వచ్చింది. భారత ప్రజాస్వామిక చైతన్యం కారణంగానే ఇలా జరిగింది. ఎంతటి వారైనా ప్రజల ముందు దిగదుడుపే అని నిరూపించిన సదర్భం ఇది. మోడీనే మోసి అలసిపోయిన బిజెపి నేతలకు కలలోనైనా ఊహించలేని పరిణామం ఇది. దేశవ్యాపితంగా ఏ ఒక్క ఎగ్జిట్ పోల్ కూడ చెప్పని స్థాయి లోకి ఆయనను, ఆయన పార్టీని పడగొట్టిన శక్తి ప్రజలదే. ప్రజలను కలవకుండా, ప్రతిపక్షాలతో చర్చించకుండా, పార్టీకి చెప్పకుండా తనకుతోచిన విధంగా ముందుకు సాగుతున్న తీరును ప్రజలు ఈసడించుకున్నారు.ఇక ఈ ఎన్నికల్లో మరో కీలక పరిణామం బిఆర్ఎస్, బిఎస్పి రాజకీయ చిత్రం నుంచి అదృశ్యమయ్యాయి. బిఆర్ఎస్‌గా మారి దేశ రాజకీయాలనే ప్రభావితం చేస్తామన్న కెసిఆర్ స్వంత నియోజకవర్గం లాంటి మెదక్ కూడా గెలవలేకపోయారు. అన్నాడిఎంకె కూడా మొత్తంగా మాయమైపోయింది. ఒడిషాలో బిజెడి కూడా బిజెపి విషయంలో ఊగిసలాడి చివరకు అధికారం పోగొట్టుకోవడమే గాక లోక్‌సభ ప్రాతినిధ్యం కూడా పోగొట్టుకుంది. ఉద్యమాలకూ ఎన్నికలకూ సంబంధం వుండదనే సిద్ధాంతాలు కూడా ఈ ఫలితాలతో తారుమారైనాయి. రైతాంగ ఉద్యమం నడిచిన చోట్ల బిజెపికి

తీవ్రమైన దెబ్బ తగిలింది. మొత్తంగా వాతావరణంలో మార్పు తేవడంలోనూ ఆ ప్రభావం పడింది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్, యు.పి, పశ్చిమ ప్రాంతంలో బిజెపి ఓటమికి ఈ ఉద్యమమే కారణంగా భావిస్తున్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం వంటి అంశాలను చర్చలోకి తేవడానికి ఆ వర్గాలను ఆకర్షించడానికి కారణమైనాయి. మైనార్టీలలో వచ్చిన మార్పు యు.పి ఫలితంలో కీలక పాత్ర వహించింది. ఏక వ్యక్తి కేంద్రంగా పని చేసే మోడీ మిశ్రమ ప్రభుత్వాన్ని నడపగలరా అనే సందేహాలు కూడా మీడియా బాహాటంగానే వ్యక్తం చేసింది. కార్పొరేట్ శక్తులు తమ ప్రయోజనాల కోసం ఎంతైనా ఒత్తిడి తెస్తుంటాయి. భారత రాజ్యాంగ రక్షణ అనే అంశాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని కాంగ్రెస్ చేసిన ప్రచారాన్ని ప్రజలు బలంగా నమ్మారు. దేశ చిత్రపటాన్ని మోడీ ముఖచిత్రంగా మార్చేసిన వైపరీత్యానికి తెర దిగింది. ఓ రకంగా చెప్పాలంటే పార్లమెంటులో ప్రజల తీర్పు మోడీ నైతిక పరాజయంగా చూడాలి. ఫాసిస్టు తరహా పాలనకు వ్యతిరేకంగా ప్రజల తీర్పుగా దీన్ని చూడాలి. దేశంలో ప్రజాస్వామిక విలువలను గౌరవించాలని తేల్చిచెప్పారు. ఇండియా' వేదికలో 99 స్థానాలతో కాంగ్రెస్ దాదాపు 40 శాతం ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ విధమైన పరిస్థితి వస్తుందని కమలనాథులు ముందుగా ఊహించలేదంటే వారు నేలవిడిచి సాము చేశారని చెప్పాలి. రాజ్యాంగం రాష్ట్రాల హక్కులు, లౌకిక తత్వం, రైతాంగ ఉద్యమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలు కాకుండా కేవలం వ్యక్తిగతమైన, ఉద్వేగ భరితమైన అంశాలే ఓటర్లను నడిపిస్తాయనే అంచనాతో ఎన్నికల్లోకి వెళ్లిన బిజెపిని గట్టి దెబ్బ కొట్టారు. ఓటర్ల తీర్పు చూస్తే ఇవన్నీ ప్రభావం చూపించాయని అర్థమవుతుంది. త్తరాన, పశ్చిమాన బిజెపి ప్రాబల్యం తగ్గలేదనీ దక్షిణాన, తూర్పున మాత్రమే ఇతరుల ప్రభావం అధికమని భావింఇన వారికి కూడా ఈ ఫలితాలు చెంపదెబ్బలాంటివి. ఉత్తర భారతంలో మోడీ స్వయంగా పోటీ చేయడమే గాక ఆయనతో దీటైన ప్రధాని అభ్యర్థిగా చలామణి అయ్యే యోగి ఆదిత్యనాథ్ పాలించే యు.పి లో బిజెపి ఘోరంగా దెబ్బతిన్నది. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట ప్రచారం, ప్రతిపక్షాలు వ్యతిరేకమనే ముద్ర ఆదుకోలేక పోయింది. యు.పి లో ప్రతిపక్షాల ముందు బిజెపి నిలువలేకపోయింది.

గతంలో దానికి స్వంతంగా 62 స్థానాలు వస్తే ఈ సారి 33కు పడిపోయాయి. గతంలో అయిదు స్థానాలే వచ్చిన ఎస్.పి ఇప్పుడు 37తో మొదటి స్థానంలోకి వచ్చింది. ములాయం మరణానంతరం అఖిలేష్ యాదవ్ నాయకత్వంలో ఇదే పెద్ద విజయం. బిఎస్పి వేరుగా పోటీ పెట్టి పూర్తిగా ఓడిపోయినా దాని వల్లనే 16 స్థానాలు బిజెపికి పోయాయి. లేకపోతే ఈ సంఖ్య మరింత అధికంగా వుండేది. బీహార్‌లోనూ కొంత ఫలితం వచ్చింది.

ఇక బిజెపి కుట్రలతో ప్రలోభాలతో ప్రాంతీయ పార్టీలన్నిటినీ చీల్చిన మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సిపి, కాంగ్రెస్ కూటమి పైచేయి సాధించి సీట్లు తెచ్చుకున్నది. బిజెపి 9 సీట్లకు పరిమితమైంది. మొత్తంపైన గతంలో దక్షిణాన 30 సీట్లు వుంటే ఇప్పుడు 41కి చేరాయి. మరో వంక 'ఇండియా' కు గతంలో 58 వుంటే ఇప్పుడు 74కు చేరాయి. ఇక తూర్పున ఒడిషాలో అధికారం, ఆధిక్యత రెండూ దక్కినా బెంగాల్‌లో బిజెపి గతంలోని స్థానాలు 12కు తగ్గాయి. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్ లలో బిజెపితో ముఖాముఖి పోటీలో కాంగ్రెస్ స్థానాలు గతంలో కంటే బాగానే పెరిగాయి. రాహుల్ గాంధీ యాత్రలు, కార్యక్రమాలు పార్టీలో కదలిక తేవడమే గాక ఆప్ కూడా కూటమితో కలసి రావడం తోడైంది. బీహార్‌లో ఆర్జేడి కూడా ముఖ్య పాత్ర వహించింది. ఈ విధంగా మొత్తంపైన ఎవరూ ఊహించని విధంగా 'ఇండియా' వేదిక బిజెపి, ఎన్‌డిఎకు దీటుగా నిలిచిందంటే ప్రజల మద్దతే కారణం.

# ధనవంతుల జాబితాలో ఇద్దరూ ఇద్దరే



**హైదరాబాద్:** మన దేశంలోని కొత్తగా ఎన్నికైన ఎంపీల్లో అందరికన్నా ధనవంతులు తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసినప్పుడు ఆయా అభ్యర్థులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అత్యంత ధనవంతుడిగా గుంటూరుకు చెందిన టీడీపీ నేత పెమ్మసాని చంద్రశేఖర్ నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో తెలంగాణకు చెందిన బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. తాజాగా ముగిసిన లోక్ సభ ఎన్నికల్లో వీరు ఇద్దరూ గెలవడంతో అత్యంత ధనవంతుడైన ఎంపీగా పెమ్మసాని నిలవగా.. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెండో స్థానంలో ఉన్నారు. ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికలలో టీడీపీ కూటమి విజయం సాధించింది. 164 అసెంబ్లీ, 21 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంది. గుంటూరులో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ గెలవడంతో దేశంలోనే ఆయన అత్యంత ధనిక ఎంపీగా నిలిచారు. ఆయన తన ఆస్తులను రూ. 5,705 కోట్లుగా ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించారు. పెమ్మసాని ప్రొఫెషన్ డాక్టర్. అయితే, ఆయన ఇలా రూ.వేల కోట్లకు ఎలా అధిపతి అయ్యారనేది అందరిలోనూ ఆసక్తిగా మారింది. పెమ్మసాని తన అఫిడవిట్ లో పేర్కొన్న వివరాల ప్రకారం.. తన పేరుపై ఉన్న ఆస్తులు రూ.2 వేల కోట్ల పైచిలుకే. తన భార్య కోనేరు శ్రీరత్న పేరు మీద మరో రూ.2 వేల కోట్ల పైనే ఆస్తులు ఉన్నాయి. కుమారుడు అభినవ్ పేరు మీద దాదాపు రూ.500 కోట్ల ఆస్తులు.. కుమార్తె సహస్రకు మరో రూ.500 కోట్ల దాకా ఆస్తులు ఉన్నట్లు పెమ్మసాని అఫిడవిట్‌లో బయటపెట్టారు. ఇవికాక, రూ.72 కోట్ల విలువైన భూములు, బిల్డింగులు, తన భార్య పేరు మీద రూ.34.82 కోట్ల విలువైన భూములు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓ రైతు కుటుంబానికి చెందిన పెమ్మసానికి ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయనేది ఆసక్తిగా మారింది. పెమ్మసాని చంద్రశేఖర్ కు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయనే విషయం ఆయనే కొన్ని ఇంటర్వ్యూల్లో చెప్పారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెం సొంతూరు. మధ్య తరగతి కుటుంబంలోనే జన్మించారు. డాక్టర్ కావాలనే ఉద్దేశంతో 1993-94లో ఉస్మానియాలో సీటు సాధించారు. కష్టపడి చదువుకుని విదేశాలకు వెళ్లి.. అక్కడ తన ప్రతిభతో బిజినెస్‌లు చేశారు. 2000 ఏడాదిలో అమెరికాకు వెళ్లి.. జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీలో ఐదేళ్లపాటు మెడికల్ టీచింగ్ ఫ్యాకల్టీగా ఉండేవారు. తాను సొంతంగా తయారు చేసిన మెడికల్ నోట్స్‌ను తక్కువ ధరకు ఆన్ లైన్‌లో అందించేవారు. అలా ఆదరణ బాగా దక్కింది. అలా యూ వరల్డ్ ఆన్‌లైన్ ట్రైనింగ్ సంస్థను పెమ్మసాని మొదలుపెట్టారు. దీని ద్వారా నర్సింగ్, ఫార్మసీ, లా, బిజినెస్, అకౌంటింగ్ విభాగాల్లో లైసెన్సింగ్ పరీక్షలకు ట్రైనింగ్ ఇచ్చేవారు. పెమ్మసాని ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఎన్నారైలకు ఫ్రీగా వైద్య సేవలు అందించేవారు. వైద్య రంగం, దాని అనుబంధ రంగాల్లో అత్యధిక వ్యాపారాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి రూ.4,568 కోట్లతో రెండో ధనిక ఎంపీగా నిలిచారు. ఈయన కొండా వెంకట రంగారెడ్డి మనుమడే కాక, అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు ప్రతాప్ సి.రెడ్డికి అల్లుడు. ఈయన 2024 ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు కూడా భారీగా పెరిగాయి. తాను గత పదేళ్ల క్రితం అఫిడవిట్ వివరించిన ఆస్తులకు, ఇప్పటికి చాలా పెరుగుదల ఉంది. 2019లో కూడా కొండా ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడారు. అప్పటి అఫిడవిట్ లో తన ఆస్తులు రూ.895 కోట్లు అని అఫిడవిట్ లో పేర్కొన్నారు. 2014లో టీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచినప్పుడు తన ఆస్తులను రూ.528 కోట్లుగా వెల్లడించారు. 2019లో పోలిస్తే ఈ 5 ఏళ్ల వ్యవధిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆస్తుల విలువ 410 శాతం పెరిగినట్లుగా అర్థం అవుతోంది. చేవెళ్ల బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అత్యధిక శాతం మెడికల్ రంగంలోనే చాలా పెట్టుబడులు ఉన్నాయి. కొండా విశ్వేశ్వర్ పేరు మీద రూ.1,178.72 కోట్ల ఆస్తులు, ఆయన భార్య సంగీత రెడ్డి పేరు మీద రూ.3,203.90 కోట్ల మేర ఆస్తులు ఉన్నాయి. అపోలో ఆసుపత్రిలోనే ఏకంగా రూ.2,577 కోట్ల విలువైన షేర్లు ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో 85 ఎకరాల వ్యవసాయ భూమి, చేవెళ్ల, హైదర్షాకోట్, స్నేహిత హిల్స్‌లో సాధారణ భూములు, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో కమర్షియల్ భవనాలు వీరికి ఉన్నాయి. ఇంకా మరెన్నో ఆస్తులు ఉన్నాయి.

# పరుగులు పెడుతున్న బంగారం వెండి ధరలు



**హైదరాబాద్:** యూఎస్‌లో జాబ్ డేటా తర్వాత పేరోల్ డేటా ఫోకస్‌లోకి రావడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి పరుగు కొనసాగుతోంది. ప్రస్తుతం, ఔన్స్ బంగారం ధర 2,391 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలోనూ క్లళెం లేని గుర్రంలా బంగారం పరుగులు పెడుతోంది. ఈ రోజు 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (24 కేరెట్లు) ధర 770 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (22 కేరెట్లు) ధర 700 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 570 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు కేవలం 100 తగ్గింది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి రేట్లు ఇలావున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 73,420 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర 67,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 55,060 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 96,100 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 73,420 వద్దకు; 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర 67,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 55,060 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర 96,100 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య...!








**కంగ్టి, జూన్ 07, మన సాక్షి :-**

సర్కారు బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయులు కీఫాయత్ అలీ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే కంగ్టి మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధన అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఒకటో తరగతిలో ముగ్గురు విద్యార్థులకు అడ్మిషన్ చేసుకున్నామని,3వ తరగతిలో ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు అడ్మిషన్ చేసుకున్నామని తెలిపారు.

**" బడిబాట కార్యక్రమం "**

కంగ్టి మండలం తడ్కల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజన్న, సంతోష్, రాధిక, ఆధ్వర్యంలో జంగ్గి కె గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తడ్కల్ జిల్లా పాఠశాలలో ఆరో తరగతి అడ్మిషన్ జరుగుతున్నాయని తెలిపారు. పరిసరాల ప్రాంత విద్యార్థులు పాఠశాలలో చేరాలని కోరారు.

**'విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి'**

కంగ్టి మండల పరిధిలోని నాగన్ పల్లి గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాని నిర్వహించడం జరిగిందని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంగ్ షెట్టి, ఉపాధ్యాయులు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, పాఠశాలో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, గురునాథ్, అనిత, మచ్చేందర్, కళ్యాణి, గంగారం, విద్యార్థులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

-బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్



**గజ్వేల్,మర్కుక్,జూన్07,మనసాక్షి**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం పెద్ద బోయిన రాములు గత వారం రోజుల క్రితం యాక్సిడెంట్ కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మర్కుక్ మండల్ బిసిసెల్ అధ్యక్షుడు సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉపఅధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, నారని ఎల్లం కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

## నీట మునిగి మృతి

**దుబ్బాక, జూన్ 7, మనసాక్షి:**



కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లిన ఓ వృద్ధుడు నీట మునిగి మృతి చెందిన సంఘటన దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన యురాలిలా ఉన్నాయి. లచ్చపేటకు చెందిన చెట్ల నర్సయ్య (75) అనే వృద్ధుడు మా ఇంటి సమీపంలో ఉన్న పెద్ద చెరువుకు కాలకృత్యాల కోసం వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి చెరులో పడి కొట్టుకుంటున్న సమయంలో వెంటనే ఆయనను బయటకు తీసి దుబ్బాక ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. నరసయ్య నీళ్లు మింగడంతో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దేవాలయం భూముల కౌలు పై వివాదం...!

### ఎకరానికి రూ.5 వేల చెల్లించాలన్న అధికారులు.

### రూ.1000 కంటే చెల్లించలేమన్న గిరిజన రైతులు...

**నేలకొండపల్లి, జూన్ 7 మన సాక్షి**



మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూములు కౌలు పై వివాదం చోటు చేసుకుంది. నేలకొండపల్లి లోని దేవాలయం కు మంగాపురంతండా లో 130 ఎకరాలు భూమి ఉంది. కాగా కౌలు ప్రతీ ఏటా ఎకరానికి రూ. 1,000 చెల్లిస్తున్నారని, ఈ ఏడాది సాగు కౌలు పెంపు కోసం శుక్రవారం గ్రామంలో రైతులతో సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ను నిర్వహించారు. ఈ సీజన్ లో ఎకరానికి దాదాపు రూ.5 వేల వరకు –చెల్లించాలని కోరారు. కాగా రైతులు ఎట్టి పరిస్థితులలో రూ.1000 కంటే రూపాయి కూడ పెంచేది లేదని తెల్చి చెప్పారు. దీంతో అధికారులుప్రభుత్వ ఆదేశాల మేరకు కౌలు పెంచాల్సిందేనని అన్నారు. దీంతో రైతులు ఆరుపులు, కేకలతో సమావేశం వేడెక్కింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం ప్రతినిధి ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడారు... ఏళ్ల తరబడి తాతా, ముత్తాతల నుంచి బీడు భూములను సొంత ఖర్చులు పెట్టి బాగు చేసుకుని సాగు చేసుకుంటున్నామని..వాపోయారు. దాదాపు 60 ఏళ్ల నుంచి తమ కుటుంబీకులు సాగు చేసుకుంటున్నామని, అందుకే ప్రభుత్వం తమకు రుణాలు, బావులకు కరెంట్ సౌకర్యం తదితర సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. కావునా ఆ భూములు సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఒక దశలో అధికారులు భూములను స్వాధీనం చేసుకుంటామని అనటంతో రైతులు అగ్రహించారు. మా భూముల జోలికి వస్తే ఎంత వరకైనా వెళ్తామని హెచ్చరించారు. దీంతో దేవాదాయ శాఖ అధికారులు చేసేది లేక సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమత, ఈవో కె.శ్రీకాంత్, చంద్రశేఖర్, వివిధ దేవాలయాల సిబ్బంది, అర్చకులు, గ్రామానికి చెందిన గిరిజన రైతులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, తేజావత్ బాలు, డి.నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, పాల్తీయ శ్రీనివాసరావు, బీ.సుకో, ధనవాత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీకి జడ్పీ చైర్మన్ సన్మానం

**నాగిరెడ్డి పేట్, జూన్ 7, మనసాక్షి ః**




నాగిరెడ్డి పేట్ నూతన ఎంపీపీగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన టేకులపల్లి వినీత కు జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దఫేదార్ శోభ రాజు శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. నాగిరెడ్డి పేట్ ఎంపీపీగా టేకులపల్లి వినీత ఎన్నికైయ్యాక మొట్ట మొదటిసారిగా కామారెడ్డి జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన సందర్భంగా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు శోభ రాజు ఎంపీపీ కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అలాగే ఎంపీపీ వినీత తాను నూతనంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టినందున , జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన సందర్భంగా మాజీ స్పీకర్ , బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దఫేదార్ శోభ రాజును, జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువలతో వారిని ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధి కోసం సహకరించాలని ఎంపీపీ వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపీపీ గా ఎన్నికైన వినీత దుర్గారెడ్డిని వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేయాలని ప్రభుత్వపరంగా ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజా సేవే లక్ష్యం గా పనిచేయాలని సూచించారు. మండల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆమెకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్,నాగిరెడ్డిపేట జడ్పీటీసి మనోహర్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల జడ్పీటీసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తూ చెరువులో పడి గొర్ల కాపరి మృతి..

**దుబ్బాక, జూన్ 7, మనసాక్షి :**



ప్రమాద వశాత్తూ చెరువులో పడి గొర్ల కాపరి మృతి చెందిన సంఘటన శుక్రవారం దుబ్బాక మండలం పెద్దగుండావెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందినగూడూరి మల్లయ్య 52 సంవత్సరాలు తండ్రి మల్లయ్య అనే గొర్ల కాపరి శుక్రవారం తన గొర్లను మెపుకొనీచుండగా మధ్యాహ్నం సమయంలో గొర్ల కు నీళ్ల కోసం సాకి చెరువులోకి వెళ్ళగా ప్రమాద వశాత్తూ చెరువులో పడి మృతి చెందాడు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మలయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిరుపేద అయినా తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మృతుని కుమారుడు శ్రీనివాస్ బోరున విలపించాడు. మృతునికి భార్య కొడుకు ఉన్నారు.

## దుకాణాల కౌలు వేలం వాయిదా..!

### గ్రామంలో టమకా వేయించాలి. భూముల పెండింగ్ కౌలు పై ఫిర్యాదు

**నేలకొండపల్లి, జూన్ 7 మన సాక్షి:**



మండల కేంద్రలలోని శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయం కు చెందిన షాపులు కౌలు కు నిర్వహించిన బహిరంగ వేలం వాయిదా వేశారు.

దేవాలయం లో శుక్రవారం నిర్వహించిన కౌలు హక్కు బహిరంగ వేలం కు ఇరువురు మాత్రమే హజరైయ్యారు. దీంతో గ్రామానికి చెందిన కొంత మంది వేలం పాట లో పాల్గొని దేవాదాయ శాఖ అధికారులను నిలదీశారు. ఎలాంటి సమాచారం లేకుండా వేలం పాట నిర్వహించటం సరికాదని వాదనకు దిగారు. ఇది ఇలా ఉండగా వేలం పాట రెండేళ్ల కు కాకుండా మూడేళ్ల వరకు నిర్వహించాలని కొంత మంది కోరటంతో ఎట్టకేలకు వేలం పాట ను వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ –కార్యనిర్వహణాధికారి కామున శ్రీకాంత్ ప్రకటించారు. ఇది ఇలా ఉండగా...సామాజిక కార్యకర పసుమరి శ్రీనివాస్.మాట్లాడారు.... గతంలో దేవాలయం కు చెందిన భూముల వేలం పాట దక్కించుకుని దాదాపు రూ.3 లక్షల వరకు చెల్లించలేదని, రికవరికీ చర్యలు తీసుకోవాలని ఈవో ను కోరారు. అదే విధంగా అలా పెండింగ్ ఉంచే వారిని పాటలో పాల్గొనకుండా చూడాలని కోరారు. దేవాలయం ఆదాయం కోల్పోకుండా అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఈవో శ్రీకాంత్, అర్చకులు తాటిపాములు లక్ష్మినర్సింహాస్వామి, తుపురాణి మధుసూధనాచార్యులు, కొడవటిగంటిశివయ్య, దేవాదాయ శాఖ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాల సరాఫరా.

### ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య.

### ఫరూక్ నగర్ మండల జడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి,

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, జూన్0 07, మనసాక్షి :**

ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తుందని ఫరూక్ నగర్ మండల జడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి తెలిపారు. శుక్రవారం షాద్ నగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ ప్రభుత్వ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను సరఫరా చేశారు ఈ కార్యక్రమాన్ని జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ అధ్యాపకులచే నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు లభిస్తుందని వెంకటరామిరెడ్డి అన్నారు. ఉత్తమ విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ సంసిద్ధంగానే ఉంటారని అన్నారు. మండలంలో 32 శాతం పుస్తకాలు సరఫరా జరుగుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠశాల డ్రస్సులు కూడా త్వరలోనే పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజా అహ్మద్ ఇద్రిస్, ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీధర్ రెడ్డి, కిష్టయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడిబాట లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి. ఐసీడీఎస్ ఏసీడీపీవో కనకదుర్గ.

**నేలకొండపల్లి, జూన్ 7 మన సాక్షి:**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఐసీడీఎస్ తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ ఏసీడీపీవో కనకదుర్గ సూచించారు. మండలం లోని మంగాపురంతండా లో శుక్రవారం అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు కార్యక్రమం ద్వారా కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులలో చైతన్యం తీసుకొచ్చి బడిలో చేర్పించే విధంగా కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల ను ంచేర్పించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల ను చేర్పించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్లు తేజావత్ కోటమ్మ, భూక్య పద్మ భూక్యా అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు నిత్యావసర సరుకులు పంపిణీ

**వెల్గటూర్ జూన్ 07, మన సాక్షి**



మండలంలోని శాఖాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే ఆపన్న హస్తం అందించారు,తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్త ఆధ్వర్యంలో వెల్గటూర్ మండలం శాఖాపూర్ గ్రామంలో చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ – సరోజ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖాపూర్ గ్రామంలోని నిరుపేద మహిళ ఈగం కళావతి కి 25 కిలోల బియ్యం, 2500 నగదు, సుమారుగా 3000 విలువైన నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల రమేష్ గౌడ్, మోత్కూరి రవి గౌడ్, మంచాల గోపాల్, ఎండి రఫీక్, నేరెళ్ల రాజు, యాంసాని నాగలక్ష్మి, ఈగం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి రంగంలో మరో ముందడుగు..

**సింగూరు కాలువ సీసీ లైనింగ్, నర్సింగ్ కళాశాలకు రూ.211 కోట్ల నిధుల మంజూరు**

**మంత్రి దామోదర్ కు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు**




**అందోలు, జూన్ 07,మనసాక్షి :**

అందోలు నియోజకవర్గ అభివృద్ధికి రూ.211 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీ చేయడంతో అభివృద్ధి రంగంలో ఆందోల్ నియోజకవర్గం మరో ముందడుగు వేసింది. నియోజకవర్గం పరిధిలోని సింగూరు ప్రాజెక్టుకు సంబంధించి కాలువలను సీసీ లైనింగ్ కోసం ప్రభుత్వం ద్వారా రూ.168.30 కోట్లు, అందోలులో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం రూ.43 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గానికి సంబంధించి ఒక్క రోజే రూ. 211 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ ఈ నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. కీ.శే ఎం.బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టు కాలువలకు సంబంధించి అందోలు, పుల్కల్, చౌటకూర్, మునిపల్లి, సదాశివపేట మండలాల్లోని కాలువలకు సీసీ లైనింగ్ పనులను చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు కెటాయించింది. 2014వ సంవత్సరంలో దామోదర్ రాజనర్సింహ డిప్యూటీ సీఎంగా ఉన్న సమయంలో సింగూరు ప్రాజెక్టు ద్వారా సింగూరు జలాలను సేద్యానికి అందించే విషయమై కాలువల నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే. అందోలు వద్ద నిర్మించతలపెట్టిన నర్సింగ్ కళాశాలకు ప్రభుత్వం రూ.43 కోట్లు మంజూరు చేసింది. సివిల్ వర్క్స్, ఫర్నీచర్ కోసం ఈ నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. బీఎస్సీ నర్సింగ్ కోర్సులో 60 సీట్ల ఇన్‌టేక్ కెపాసిటీతో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ నుంచి అఫిలియేషన్ పొంది, ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ (ఢిల్లీ) నుంచి క్లియరెన్స్ పొందారు. సివిల్ పనులు, పరికరాలు మరియు ఫర్నిచర్ సేకరణకు తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీఈ))కి అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**మంత్రికి కృతజ్ఞతలు**

దామోదర్ రాజనర్సింహ మంత్రి భాధ్యతలను చేపట్టిన ఐదు మాసాల్లోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.500 కోట్లు మంజూరు చేయించినట్లు మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య ,కౌన్సిలర్లు చిట్టిబాబు, నాగరాజు,దుర్గేష్, హరికృష్ణలు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సింగూరు కాలువల సీసీ లైనింగ్ పనులకు రూ.168.30 కోట్లు, అందోలు వద్ద నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు రూ.43 కోట్లు మంజూరు చేసారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మన్, నాయకులు ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ, గుర్రం కృష్ణ, వి.సతీష్, మధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేద కుటుంబనికి ఆర్థిక సాయం

**మంగపేట జూన్ 7, మన సాక్షి ప్రతినిధి**



మంగపేట మండలం పొదుమురు గ్రామానికి చెందిన ఎండి యాకుబ్ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తు, గత రెండు నెలల క్రితం జబ్బోనిగూడెం లో ఆకస్మాత్తుగా ట్రాక్టర్ బోల్తా పడి చనిపోయారు, అతనికి భార్య రేష్మి ముగ్గురు పిల్లలు ఉన్నారు, భర్త చనిపోయాడని బాధ తట్టుకోలేక భార్య మనస్థాపనీకి గురై చనిపోయారు ఇప్పుడు ఆ ముగ్గురు పిల్లలు అనాధలుగా మిగిలిపోయారు ఆ విషయం తెలుసుకోని. ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబంలోని పిల్లలను పరామర్శించి 25 కేజీల బియ్యం, 2 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గుండేటి రాజు యాదవ్, ఖరీమ్, ముప్పారావు సందీప్, సాధనపల్లి రవి, శ్రీను, యాకుబ్, గార అరుణ్ కుమార్, తదితరులు పాలుగోన్నారు.

# రామకోటి రామరాజుకు ఘన సన్మానం

**గజ్వేల్,జూన్07,మనసాక్షి**



**25 సంవత్సరాల కృషి, పట్టుదల అమోఘం**

**జగదేవపూర్ భక్త బృందం**

గత 25సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి పట్టుదల అమోగమని జగదేవపూర్ వెంకటేశ్వర దేవాలయ కమిటీ వారు శుక్రవారం నాడు షాలువ కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని సేవ చేసుకోవడం అందరికీ రాదన్నారు. మా జగదేవపూర్ గ్రామస్తులచె భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందజేసి,కళ్యాణం అనంతరం మళ్ళీ ముత్యాల తలంబ్రాలు మాకు అందించడం అందరికీ సాధ్యం అయ్యేపని కాదన్నారు. అలాంటి రామభక్తి సేవ చేసుకోవడం రామకోటి రామరాజుకె చెందిందన్నారు. అందుకే భద్రాచలం దేవస్థానం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం ఆయన భక్తికి నిదర్శనం అన్నాడు. ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుళ్లపల్లి వెంకటేశం,మరిపడిగే రాము, అయిత కేశవులు,బుద్ధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు ప్రజలు కాల్చి వాత పెట్టిండ్రు..!

**కారును బొంద పెట్టడమే ప్రజల లక్ష్యం**

**పాడెకట్టి దింపుడు గాలం చేసే రోజులు ముందున్నాయి**

**ఒంటెద్దు పోకడ వహించిన శ్రీనివాస్ రెడ్డి**

**డిసిసి కార్యదర్శి కమలాకర్**




**దుబ్బాక, జూన్ 7, మనసాక్షి :**

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీ టిఆర్ఎస్ కు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, దుబ్బాక ఇన్చార్జిగా ఉన్న శ్రీనివాస్ రెడ్డి ఒంటెద్దు పోకడే ఓట్లు తక్కువ పడ్డాయని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుత పార్లమెంట్ గెలుపు రేపటి స్థానిక సంస్థల గెలుపుకు నాంది అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఒంటెద్దు పోకడతో కార్యకర్తలను సరిగ్గా పట్టించుకోకపోవడం వల్లనే దుబ్బాక నియోజకవర్గంలో కేవలం 31 వేల ఓట్లు వచ్చాయన్నారు. ఆయనే వెంటనే నైతిక బాధ్యత వహించి తప్పుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలు నియంతృత్వ టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. త్వరలో టిఆర్ఎస్ పార్టీకి పాడే కట్టి దింపుడు గల్లం చేసే రోజులు ముందున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మెరుగైన ఫలితాలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే రాజిరెడ్డి, తాళ్ల అంజగౌడ్, సంజీవరెడ్డి, ఐలయ్య, బోయిని పరుశరాములు, అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి అథెటిక్స్ పోటీల్లో కాంస్య పథకం సాధించిన బైకని గౌతమి

**ఎండపల్లి ,జూన్ 07,ఎండపల్లి**



మండల కేంద్రానికి చెందిన బైకానీ గౌతమి రాష్ట్రస్థాయి యూత్ అథ్లెటిక్స్ పోటీలు ఈనెల 6 నుండి 7 వరకు హనుమకొండ జిల్లాలో జరిగిన అండర్ 18 విభాగంలో 3 కిలో మీటరు రేస్ వాకింగ్ లో పాల్గొని రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించి కాంస్య పథకాన్ని పొందింది ఈ సందర్భంగా బైకానీ గౌతమిని జగిత్యాల జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి కోశాధికారి బైకని కొమురయ్య జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసి యేషన్ కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని అభినందించడం జరిగింది,

## డివిజన్ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి వచ్చా

**వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు**

**చట్టపరమైన చర్యలకు సిద్ధం**

**జక్కపై కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఫైర్**

**మేడిపల్లి, జూన్.07 (మన సాక్షి):-**



కేవలం డివిజన్ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి వచ్చానని పీర్జాదిగూడ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ మేయర్ అతని అనుచర వర్గం కావాలనే తనను వ్యక్తిగతంగా దూషిస్తూ టార్గెట్ చేస్తున్నారని అన్నారు. గురువారం మేయర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తనపై వ్యక్తిగత దూషణలు చేశారని, సమాజిక మద్యమాలలో తనను చులకన చేసే విధంగా మేయర్ వర్గం వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునటనని హెచ్చరించారు.

## నీట్ ఫలితల్లో ప్రతిభ కనబరిచిన పాపి శెట్టి దుర్గ



**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు ప్రతినిధి, జూన్ 07 మనసాక్షి:**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని వాసవి కన్యాకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్ ఆద్వర్యంలో నీట్ ఫలితల్లో 637 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన పాపి శెట్టి దుర్గ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తల్లి తండ్రులు పాపి శెట్టి అరవింద్ కల్యాణి శ్వేత, తాత మాకు గర్వాంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి ఎడ్యుకేషన్ అధ్యక్షుడు మండెం చంద్రశేఖర్,ఆర్యవైశ్య నాయకులు డాక్టర్ బికుమండ్ల శ్రీనివాస్,బికుమండ్ల నర్సింహా, నటరాజ్ యాదయ్య, ఆకుతోట శ్రీనివాస్,అర్థం లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## మరకత శివాలయంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి సన్మానం

**శంకర్‌పల్లి: జూన్ 07: (మన సాక్షి)**



చేవెళ్ల ఎంపీగా బిజెపికి చెందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి 1,73,000 ల మెజార్టీ సాధించారు. సరిగ్గా రెండు నెలల క్రితం బిజెపి అధిష్టానం కొండా విశ్వేశ్వర్ రెడ్డిని చేవెళ్ల బిజెపి అభ్యర్థిగా ప్రకటించింది. ప్రకటించిన రెండు, మూడు రోజులకే శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని కొండ విశ్వేశ్వర్ రెడ్డి సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న ఆలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ స్వామి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించి, లింగాన్ని ఇచ్చి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. దయాకర్ స్వామి శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ సరిగ్గా రెండు నెలల క్రితమే కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆలయాన్ని సందర్శించినప్పుడు భారీ మెజార్టీతో చేవెళ్ల గడ్డపై గెలుస్తారని అందరి సమక్షంలో చెప్పారని పేర్కొన్నారు. దయాకర్ స్వామి ఈ విషయాన్ని మీడియా ముందు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దయాకర్ స్వామి చెప్పినట్టుగా వంద శాతం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

# అధిక సాంద్రత ప్రత్తి సాగుకు రైతులు ముందుకు రావాలి

**-మండల వ్యసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి**

**గజ్వేల్,మర్కుక్,జూన్07,మనసాక్షి**



అధిక సాంద్రత పద్ధతిలో లో పత్తి సాగు చేయడం వలన దిగుబడులు గణనీయంగా పెరుగుతున్నాయని మండల వ్యవసాయ ఆధికారి నాగేందర్ రెడ్డి తెలిపారు.
ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు మరియు పూత తొందరగా రావడం జరుగుతుంది. తక్కువ రోజులలోనే 20 నుండి 30 వరకు కాయలు వస్తున్నాయి. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పద్ధతి ద్వారా సాగు చేస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎకరాకు 25-30 కేజీ ల యూరియా 15 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుండి 7407 మొక్కల సంఖ్య ఉండటం వలన మొక్కలు బాగా పెరగడం,పంటకాలం పెరగడం వల్ల తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వలన ఆశించిన మేరకు రైతులకు దిగుబడి రావడం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రజినీకాంత్ రైతులు రాశి ప్రతినిధి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలరెడ్డిపల్లె మారేమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**రామసముద్రం జూన్ 7 మనసాక్షి**



మండలం లోని పెద్దకురప్పల్లె పంచాయతీలోని తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో వెలిసిన గ్రామదేవత మారేమ్మ అమ్మవారికి ప్రీతి మైన శుక్రవారం రోజున అమ్మవారికి వేపాకు పట్టువస్త్రాలు సమర్పించి పలురకాల పుష్పలతో అలంకరణ,అభిషేకలు అర్చనలు నిర్వహించిన పూజారీ కృపాకర ఘనంగా నిర్వహించారు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, అమ్మవారికి పలురకాల పుష్పలతో అలంకరణ చేశారు ,అమ్మ వారి కీర్తనలతో భక్తులు భజనలు చేశారు. అలాగే వచ్చిన భక్తులకు మహామంగళహారతి ఇచ్చిభక్తులకు దర్శనబాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## టిడిపి కూటమి ఘన విజయం పై హర్షం..!

**- పార్లమెంటు అధ్యక్షులు రమేష్**

**దుబ్బాక , జూన్ 7, మనసాక్షి:**



ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల లో తెలుగుదేశం పార్టీ కూటమి 164 సీట్లతో అఖండ విజయం చరిత్రలో నిలిచిపోతుంది అని మెదక్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఇళ్లేందుల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అయన మాట్లాడుతూ... ఇది జగన్ అహంకారానికి, నియంత పాలనకు చెంపపెట్టు అని తెలిపారు. పార్టీఅధినేత చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రి గా ప్రమాణ శ్వీకారం సందర్భంగా అధినేత కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు లో చంద్రబాబునాయుడు గారు క్రియాశీలక పాత్ర పోషిస్తారని తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కి పాటుబడతారని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణా లో తెలుగుదేశం పార్టీ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇంతటి ఘన విజయం తో తెలుగుదేశం కూటమి నిగెలిపించినందుకు ప్రజలకు,కూటమి నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## చామలను కలిసిన డాక్టర్ బోయినపల్లి రేఖ

**అర్వపల్లి,జూన్ 7,మన సాక్షి:**



భువనగిరి పార్లమెంటు సభ్యుడుగా రికార్డు మెజారిటీతో విజయం సాధించిన కిరణ్ కుమార్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జాతీయ టెన్నిస్ క్రీడాకారిని, రేఖ ఫౌండేషన్ ఫౌండర్, డాక్టర్ బోయినపల్లి రేఖ కలిసి శుభకంక్షలు తెలియజేశారు. ఎన్నికలకు ముందు తన సొంత గ్రామమైన అర్వపల్లి మండలం అడి వేముల, గ్రామంలోని ముత్యాలమ్మ దేవాలయంలో, మంత్రి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామ్యూల్ సమక్షంలో బి ఫారంకు, నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన విషయం తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తన సొంత గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మద్ది పద్మ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాలి సత్తిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన జానారెడ్డి

**వేములపల్లి,జూన్ 07,మన సాక్షి:**




కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శించారు. శుక్రవారం ఇటీవల మరణించిన సత్తిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి , డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్, పిసిసి డెలిగేట్ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పుట్టల కృపయా, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు బొంగరాల వినోద్ , కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలపరిచిన ప్రజలకు అభినందనలు

**అర్వపల్లి,జూన్ 07,మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం నుండి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు మనస్పూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి రానంతటి భారీ మెజారిటీతో తనని గెలిపించాలర నీ, ఇప్పుడు మరొక ఇరవై ఐదు వేలు భారీ మెజారిటీతో పార్లమెంటు సభ్యుని గెలుపుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేసినట్లుతెలిపారు. ఎన్నికలలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక స్థానాలని గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, సహకారంతో నియోజకవర్గం ఆ న్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన

### - బడిబాట కార్యక్రమం




**మాడుగులపల్లిబీ జూన్ 07 మన సాక్షి**

మాడుగులపల్లి మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులులు మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ పిల్లల వివరాలు సేకరించడం జరుగుతుందని, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సన్న బియ్యం తో భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు ప్రభుత్వమే ఇస్తుందని ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన మెరుగుపడిందని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే పోటీ పరీక్షలలో ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట లింగారెడ్డి, ఉపాధ్యాయులు లింగారెడ్డి,సోమయ్య, జానయ్య, అరుణ ,దేవిక ,సురేష్, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**మిర్యాలగూడ టౌన్, జూన్ 07, మన సాక్షి:**



ప్రైవేటు విద్యా సంస్థలు ఫీజులు, యూనిఫాం, పుస్తకాలు, షూ, బెల్టు అంటూ అధిక డబ్బులు వసూలు చేస్తూ వ్యాపార సంస్థలు వ్యవహరించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా వ్యవహరించే ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టకుండా విద్యాధికారులు చోద్యం చూడడాన్ని తప్పుపట్టారు ఇప్పటికే చాలా విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు డ్రెస్సు, బెల్టు, షూ అంటూ గోదాములు ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను వ్యాపార వ్యవస్థగా తయారు చేయడానికి చూస్తూ ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి నుండి చర్యలు తీసుకోపోవడాన్ని తప్పుపట్టారు ఇటువంటి తప్పుడు కార్యక్రమాలు చేయకుండా ఉండాలంటే ప్రభుత్వ ఉద్యోగులందరూ నీతి, నిజాయితీతో, ఆత్మశుద్ధితో పనిచేస్తే తప్ప ఈ దోపిడీలను కట్టడి చేయలేమన్నారు అటువంటి తప్పుడు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకుండా ఉండడానికి ప్రభుత్వ విద్యాధికారులు అవినీతికి పాల్పడుతున్నారని సందేహం వ్యక్తం చేశారు.సాధారణ ప్రజల లేదా సామాజికవేత్తలు ప్రశ్నించిన సామాజిక మాధ్యమాలలో చూపించినప్పటికీ పట్టించుకోకపోవడం దేనికి సంకేతం అని అనుమానం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండ జోష్ గౌడ్ రెడ్డిమల్ల నాగరాజు ,సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ కళ్యాణం...కమనీయం..!

**వేములపల్లి, జూన్ 07, మన సాక్షి:**

మండల కేంద్రంలోని రావులపెంట గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణం కమనీయంగా సాగింది. శుక్రవారం ఉదయం నుంచి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కోలాట ప్రదర్శనలు చేశారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామిని గ్రామం మొత్తం కలియుగ తిరుగుతూ టాక్టర్లలో ఊరేగింపు చేశారు. మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కోలాట పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ జిన్న నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి,అవిరెండ్ల వేణు, సైదులు, ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, బీరవెల్లి సతీష్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**భక్తులకు పులిహోర ఏర్పాటు:**





శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి జాతర మహెూత్సవానికి విచ్చేసిన భక్తులకు పులిహోర వేర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ దైవ చింతతో భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలికంటి వెంకన్న, కట్ల జాన్ రెడ్డి,పల్ల గోవర్ధన్,తర్రికొప్పుల కాంతయ్య, ఓరుగంటి రమేష్, జిన్నా రామ్ రెడ్డి, తాటి సత్తి రెడ్డి, జిన్న మోహన్ రెడ్డి, సమ్మక్క బోర్ వెల్, కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపుకు కాంగ్రెస్ వాళ్లే ఓట్లు వేశారు

### అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్-వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్,జూన్ 07,మనసాక్షి**



గజ్వేల్ క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీ ఎలక్షన్లలో గజ్వేల్ నుండి 20వేల మెజార్టీ ఇచ్చిన గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు . గజ్వేల్ ఆత్మగౌరవానికి గజ్వేల్ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినందుకు గజ్వేల్ అభివృద్ధికి గజ్వేల్ ఆత్మ గౌరవానికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కొరకు హరీష్ రావు కారణమని చేసిన వ్యాఖ్యలను వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ గెలవడం జరిగింది. దానికి రేవంత్ రెడ్డి దగ్గరుండి బిజెపికి ఓటు ఏపించారని రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించిన వంటేరు ప్రతాపరెడ్డి మల్కాజ్గిరి లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలిచారు. మరి రేవంత్ రెడ్డి ఈటెల ఓటు వేయమని ప్రచారం చేశారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు,కాంగ్రెస్ ఓట్లు అన్ని బిజెపికి వేస్తేనే వాళ్ళు గెలిచారని ప్రశ్నించారు, ఆలోచించకుండా అనాలోచితంగా ఒక బాధ్యతాయుతమైన హెూదాలో ఉండి అర్థరహితమైన మాటలను రేవంత్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు.

బిజెపి కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ రాష్ట్ర గళాన్ని ఢిల్లీలోని పార్లమెంటులో తమ గళాలను సమస్యలపై మాట్లాడలేరన్నారు, ఎందుకంటే వారు ఎంతసేపు ఢిల్లీ గులాముకులకే లొంగి ఉంటారన్నారు,
తెలంగాణ రాష్ట్రం కోసమే పుట్టినటువంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేసేది,సంక్షేమంలో అవినీతి లేకుండా పథకాలను అందించేది ఒక బిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున రైతుల తరఫున మల్లన్న సాగర్ కొండ పోచమ్మ సాగర్ లలో నీటిని నింపి రైతులకు ప్రజలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పైన ప్రజలకు వచ్చిన ఆపదల పైన ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై ప్రజా గొంతుకై ప్రజల వెంటే ఉంటామన్నారు.
ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతామన్నారు, ప్రజల పక్షాన్నె మాట్లాడుతమన్నారు. తెలంగాణ గొంతుకనే బిఆర్ఎస్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ పెండింగ్ లో ఉన్న కెనాల్స్ వర్క్ ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.
అలాగే గజ్వేల్ నియోజకవర్గం లో 170 కోట్ల నిధులను గత ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెనక్కి తీసుకొని గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిని అడ్డుకుంటుందని మండిపడ్డారు. వెంటనే 170 కోట్ల నిధులను మంజూరు చేసి గజ్వేల్ నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో రైతులతో ప్రజాప్రతినిధులతో అడుగడుగునా కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో రికార్డ్స్ తనిఖీలు

**మిర్యాలగూడ టౌన్, జూన్ 07, మన సాక్షి:**



సమాచార హక్కు చట్టంలో సెక్షన్ 2(జే) సమాచార హక్కు ప్రకారం ప్రతి ఒక పౌరునికి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రికార్డుల తనిఖీకి, రికార్డుల తనిఖీ సమయంలో అవసరమైన సమాచారాన్ని ఫొటోస్ తీసుకోవచ్చు ,లేదా అధికారులను అడిగి అట్టి సమాచారాన్ని ధ్రువీకరించుకొని తీసుకునే అవకాశం ఉంటుందని సమాచార హక్కు కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్ రాజు ,చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్ రాజులు తెలియజేశారు. ప్రజలు కడుతున్నటువంటి పన్నులచే ప్రభుత్వ యంత్రాంగం విధివిధానాలని, అభివృద్ధి కార్యక్రమాలని నిర్వహిస్తారని , ప్రభుత్వం నిర్వహిస్తున్న విధివిధానాలు, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి పౌరునికి కొన్ని చట్టాల ద్వారా భాగస్వామ్యం అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు హక్కులపై , చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని రూపుమాపవచ్చు అని తెలియజేశారు. ఇది రికార్డ్స్ తనిఖీలు కొన్ని ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకున్నామని దానిని మరొకసారి పరిశీలించిన తర్వాత బహిర్గతం చేస్తామని తెలియజేశారు.

## సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఎండపల్లి,జూన్ 07,మన సాక్షి**



ఎండపల్లి మండలంలోని గుల్లకోట, చర్లపల్లి, పలు గ్రామాలలో సిఎస్సి హెల్త్ కేర్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డు కలిగి ఉన్న దాదాపు 70 మంది కి రక్తం, మూత్రం, పరీక్షలు చేశామన్నారు ప్రతి ఒక్కరికి ఉచిత వైద్య సేవలు ఆరోగ్య పరీక్షలు పలు రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేసి రిపోర్టులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీప్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఫ్లెబో అనిల్ మధు విష్ణు తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న " గెలుపు రాష్ట్రానికి మరో మలుపు..!

### - అభినందనలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక, జూన్ 7, మనసాక్షి**




ఎమ్మెల్సీ ఎన్నికల్లో చింతపండు నవీన్( తీన్మార్ మల్లన్న ) గెలుపు రాష్ట్రానికి మరో మలుపు అని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం తీన్మార్ మల్లన్న గెలుపు సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపి మాట్లాడారు... తెలంగాణలో ఇతర పార్టీలకు స్థానం లేదని అని, వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి, మధు యాస్కి గౌడ్, ఆకుల దేవేందర్, సద్ది రాజిరెడ్డి, గుండా శంకర్, ఊశయ్య గారి రాజిరెడ్డి, ప్రభాకర్, బాలకిషన్తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కాడెద్దు మృత్యువాత....

**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, జూన్ 07: మన సాక్షి :**



విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అన్యం పుణ్యం ఎరగని ఒక మూగజీవి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృత్యువాత పడింది. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం పెద్దమాడ్గుల గ్రామానికి చెందిన రైతు జల్లెల రాజు వ్యవసాయం పొలంలో ఉన్న విద్యుత్ స్తంభానికి ఉన్న కండెన్సర్ పగిలిపోయి విద్యుత్ వైరు కిందకు వేలాడుతోంది. ఈ విషయం రైతు రాజు అనేకమార్లు కిందకు వేలాడుతున్న వైరుని సరిచేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించుకున్న వారు సరి చేయలేదు. కాగా శుక్రవారం రైతు జల్లెల్ల రాజు బండిలో వ్యవసాయ పొలానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా కిందకు వేలాడుతున్న విద్యుత్ వైరు ఎద్దు కొమ్ముకు తగిలి విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. క్షణాల్లో మిగతా ఎద్దుతోపాటు రైతు రాజు ప్రాణాలను దక్కించుకున్నారు. విద్యుత్ ఘాతంతో మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 70 వేల వరకు ఉంటుందని బాధితుడు రాజు ఆవేదన చెందుతున్నాడు. విద్యుత్ వైర్ కిందకు వేలాడుతుండడాన్ని గత మూడు రోజుల నుంచి విద్యుత్ అధికారులు, సిబ్బందికి పలుమార్లు ఫోను ద్వారా విన్నవించిన, విద్యుత్ కార్యాలయానికి వెళ్లి సమాచారం ఇచ్చిన విద్యుత్ అధికారులు, సిబ్బంది పట్టించుకోలేదని బాధిత రైతులు వాపోయారు. విద్యుత్ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంతో కరెంటు షాక్ తో పాడెద్దు మృత్యువాత పడిందని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, బాధిత రైతును ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

**నల్లగొండ, జూన్ 7, మన సాక్షి.**

జూన్ 9 న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నల్గొండ జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. నల్గొండ జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది . 16899 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను రాయనున్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోన్నారు. పరీక్షలు నిర్వహించే రోజున అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్ విధించనున్నారు. పరీక్ష కేంద్రాలకు 3 కిలో మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయనున్నారు. పోలీస్ ల ద్వారా అవసరమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 47 పరీక్ష కేంద్రాలలో బందోబస్తు తోపాటు, పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు వెళ్లే ముందు తనిఖీచేయడం, అలాగే మహిళా అభ్యర్థుల తనిఖీకి మహిళా పోలీసులను సైతం నియమించారు. అనుమతించిన వారు తప్ప పరీక్ష కేంద్రాలలో ఇతరులు ఎవరు వెళ్లడానికి వీలులేదు. ప్రతి రూటుకి తప్పనిసరిగా భద్రత ఏర్పాటు చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపాలిటీ ద్వారా పరిశుభ్రత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టీసీ ద్వారా అవసరమైనన్ని బస్సులను నడపనున్నారు. అంతేకాక అభ్యర్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫ్రీక్వెన్సీ సైతం పెంచనున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు.

**అభ్యర్థులకు ముఖ్యమైన సూచనలు**

అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. 10 తర్వాత వస్తే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే మొబైల్ ఫో.న్ అనుమతి ఉంటుంది.ఇంకా హాల్ టికెట్లు రాని అభ్యర్థులు హాల్ టికెట్లను ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు.పరీక్ష కేంద్రంలోకి క్యాలిక్యులేటర్లు , పేజర్లు ,సెల్ ఫోన్లు, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ డివైస్లు, వాచ్ లు, మ్యాథమెటికల్ టేబుల్స్ ,లాక్ బుక్కులు, లాగ్ టేబుల్స్ తీసుకు రాకూడదు వాలెట్లు, హ్యాండ్ బ్యాగ్ లు, ఫోచస్, రైటింగ్ ప్యాడ్, నోట్ చార్ట్స్ ,లూజ్ సీట్లు, అలాగే బంగారు ఆభరణాలు, ఇతర గాడ్జట్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, రికార్డింగ్ వస్తువులు తీసుకు వచ్చేందుకు అనుమతించడం జరగదు. అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు మాత్రమే వేసుకోని రావాలి. పరీక్ష పూర్తయ్యేంతవరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళకూడదు.పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళే ముందు తప్పనిసరిగా ఓఎంఆర్ ఆన్సర్ సీట్లను అప్పగించి వెళ్ళాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రంలో ఉదయం 9:30 గంటల నుండి అభ్యర్థుల బయోమెట్రిక్ ప్రారంభమవుతుంది. అందువల్ల తప్పనిసరిగా బయోమెట్రిక్ ఇవ్వాలి.అలాగే ఎగ్జామినేషన్ తర్వాత తిరిగి వెళ్లే ముందు సైతం తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది. బయోమెట్రిక్ వేయని, ఓఎంఆర్ ఆన్సర్ సీటును అప్పగించని అభ్యర్థుల ఓఎంఆర్ ల ఆన్సర్ మూల్యాంకనం చేయడం జరగదు . అలాగే పరీక్ష రాసే అభ్యర్థులు మెహెంది ధరించవద్దు.తాత్కాలిక టాటూస్, అభ్యంతరకరమైన మెటీరియల్ ను ధరించడం వంటివి చేయకూడదు.ప్రతి అర్ధగంటకు ఒకసారి అభ్యర్థుల సౌకర్యార్థం బెల్ ను మోగించడం జరుగుతుంది. అవసరమైతే ఇన్విజిలేటర్ ద్వారా సైతం అభ్యర్థులు సమయాన్ని తెలుసుకోవచ్చు. అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. హాల్ టికెట్లు పై సూచనలు అన్నిటిని ప్రతి అభ్యర్థి తప్పకుండా చదువుకోవాలి .

# జిల్లా అధ్యక్షులుగా ఆకారం శ్రీను ఎన్నిక



**అర్వపల్లి,జూన్ 7,మన సాక్షి:**

తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండల కేంద్రానికి చెందిన ఆకారం శ్రీనివాసులు ను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రింగు రాంబాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా అధ్యక్షునిగా ఆకారం శ్రీనివాసులును ఎంపిక చేసినట్లు తెలిపారు.ఉన్నత విద్యావంతుడు మృదుస్వభావి , మితభాషి, విద్యార్థులు, యువకుల పై ,నిరుద్యోగులపై సమగ్ర అవగాహన కలిగిన వ్యక్తిని నియమించినట్లు రాష్ట్ర యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దేవరకొండ మస్తాన్ (జానయ్య) పెరిక కొండారం శాలిగౌరారం మండలం, అన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకారం శ్రీనివాస్ ,మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సమస్యలపై, నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రతినిధులతో, కార్పొరేటు సంస్థల యజమానులతో సంప్రదింపులు జరిపి యువతకు ఉపాధి కల్పించే దిశగా పనిచేస్తానని అన్నారు. ఈ సంస్థ ఏర్పాట అయినప్పటినుండి అనేకమంది యువతి యువకులకు స్వచ్ఛందంగా ఉపాధి కల్పించినట్లు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు ఫీజు రాయితీలను కల్పించే విధంగా సహాయ సహకారాలు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రింగు రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దేవరకొండ మస్తాన్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు, తాటిపాముల నరసింహ, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు, బొబ్బలి జానీ యాదవ్, జాజిరెడ్డిగూడెం నుండి, కోమిరే నాగరాజు, మామిడి మత్స్యగిరి ముదిరాజ్, చల్ల సత్యనారాయణ, బరపటి లక్ష్మణ్, కాసర్లపాడు నుండి, చంటి, సైదులు, పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి అందరూ సహకరించాలి

**అర్వపల్లి,జూన్ 07,మన సాక్షి:**



వ్యవసాయం చేసే రైతుల అభివృద్ధికి అందరూ తగిన విధంగా సహాయ సహకారాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు ధరూరి యోగానంద చార్యులు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున తైవాన్ పంపు సేల్స్ మరియు రిపేరు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. పంటలు అధిక మొత్తంలో పండాలంటే పైరుకు చీడపీడలు లేకుండా చూడాల్సిన బాధ్యత రైతులపై ఉంటుందని అన్నారు, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కొత్త, పురుగుమందులను స్ప్రే చేయడానికి తైవాన్ పంపుల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మండల వ్యాప్తంగా ఈ పంపులను రిపేరు చేసే షాపు ఇంతవరకు ఎక్కడ లేదని సమస్య వస్తే రైతులు సూర్యాపేట, తిరుమలగిరి , లాంటి దూర ప్రాంతాలకు వెళ్లి రావడం వలన సమయం కలిచి రావడం లేదని అన్నారు, చదువుకున్న యువకులు ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వచ్ఛందంగా స్వయం ఉపాధి పనులను కల్పించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ముఖ్యంగా రైతుల సమస్యలను , రైతుల ఇబ్బందులను, గుర్తించి వారి సమస్యల పరిష్కారం కొరకు తైవాన్ పంపులు సేల్స్, రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రాంబాబు ముదిరాజ్ ను అభినందించారు, అలాగే నిర్వాహకులు మేకల మహేందర్ ముదిరాజ్, ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మురపాక సత్యం, తుంగతుర్తి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, వేల్పుల రమేష్ ముదిరాజ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శిగా నసీ ర్ గౌడ్, దాసరి సోమయ్య, బింగి కృష్ణమూర్తి, శ్రీకాంత్, ముత్యాల బుచ్చిబాబు, సేవాదళ్ అధ్యక్షుడు గిరిబాబు, పులిచెర్ల ప్రభాకర్, మహిళా సంఘం నాయకురాలు కృష్ణకుమారి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేకల సునీత ముదిరాజ్, పాల్గొన్నారు.

# దౌర్జనంగా ర్యాంప్ తొలగించిన మున్సిపల్ సిబ్బంది

**కొంతమంది వ్యక్తుల కక్ష సాధింపు చర్య**

**డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ గాయత్రి**

**సూర్యాపేట,జూన్ 07,మన సాక్షి:**



గత 15 సంవత్సరాల క్రితం కట్టిన భవనానికి ఉన్న ర్యాంపు మెట్లు అక్రమంగా మున్సిపాలిటీ సిబ్బంది తొలగించారని,ఇన్ని సంవత్సరాలు గా అడ్డురాని ర్యాంపు మెట్లు ఇప్పుడే ఎందుకు అడ్డు వచ్చిందని బాధితులు డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ గాయత్రి వాపోయారు. విషయం తెలుసుకున్న వారు సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేస్తే సమాధానం చెప్పకుండానే ఫోన్ పెట్టేశారు అంటూ ఆరోపించారు.చట్ట ప్రకారంగా మూడు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా మాకు ఒకటే నోటీసు ఇచ్చారు. నోటీసు రాగానే మేము స్పందించి తొలగిస్తాము అని సమాధానం ఇచ్చాము, కానీ రాత్రికి రాత్రే ఎవరు లేని సమయంలో ఇలా దౌర్జన్యంగా ర్యాంపులను మెట్లను తొలగించడం ఏంటి అని అన్నారు. ప్రజలకు సేవ చేసే ఆసుపత్రి భవనానికి ర్యాంపు తొలగిస్తే రోగులు ఎలా నడుస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మాకు కొంత సమయం ఇవ్వకుండా ఇలా దౌర్జన్యంగా ఎవరు లేని సమయంలో ర్యాంపు, మెట్లను తొలగించడం తగదు అని అన్నారు.అత్యవసర సమయంలో వచ్చే రోగులు మృతి చెందితే అధికారులు బాధ్యత వహిస్తారా అని అన్నారు.అజాత శత్రువులుగా ఉన్న మా పై కొంతమంది వ్యక్తులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాక్షస ఆనందం పొందుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు..రాజకీయ వత్తిళ్ళతోనే రోడ్డుకు కాలువకు అడ్డం లేకున్నా అధికారులు ర్యాంపును తొలగించడం జరిగిందని వాపోయారు.

# సాయి సన్నిధిలో ప్రారంభమైన 17వ వార్షికోత్సవాలు





**చింతపల్లి,జూన్ 7,మన సాక్షి:**

శ్రీ షిరిడి సాయి 17వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని చింతపల్లి మండలంలో భక్త చింతామణిగా వెలసి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉదయం ప్రాత కాలం నుండి ప్రారంభమయ్యాయి.ఉదయం బాబాకు అభిషేకం తో వేద పండితులైన చండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ కొడకొండ్ల శ్రీ రామ్ చరణ్ శర్మ ఆధ్వర్యంలో శడోష భుజ వినాయక గౌరీ పూజ దేవి పుణ్యవచనం, ధ్వజారోహణము, గోపూజ, అఖండ దీప స్థాపన, దీక్ష కంకణ ధారణ, రిత్వి కరణము పంచాంగ విప్రాసన,మండపారాధనలు, యాగశాల ప్రవేశము అగ్ని ప్రతిష్ట, సహస్ర మోదక లక్ష్మీ గణపతి హోమము పూర్ణాహుతి కార్యక్రమాలు నేను ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వేలాది మంది భక్తులు విచ్చేసి దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి బ్రహ్మోత్సవం కార్యక్రమాలలో భక్తులు పాల్గొని యజ్ఞ పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ ప్రాంగణం వేలాది మంది భక్తులతో కిటకిటలాడుతూ వేద మంత్రోచ్ఛరణల నడుమ స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాహోమం కలశపూజ ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్మన్ మంచికంటి ధనంజయ, ఊరే కృష్ణయ్య, కొమిరిశెట్టి వెంకటయ్య, తడక మల్ల శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి దాంపతులు పాల్గొని వార్షిక కార్యక్రమాలు మొదటి రోజు నిర్వహించారు. బాబాకు ఉదయం హారతి మధ్యాహ్నం హారతి తో పాటు పుష్పాభిషేకం, చందన అభిషేక కార్యక్రమాలు కన్నుల పండుగ చేపట్టా రు. ఈ వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం పచ్చటి తోరణాలతో ఎంతో ఆహ్లాదకరంగా జరిగిందివిరాజిలింది. వారి దేశానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు మరో రెండు రోజులు అత్యంత వైభవపేతంగా కన్నుల పండుగగా నిర్వహించనున్నారు.

# పెండింగ్ కరువు భత్యంను వెంటనే ప్రకటించాలి

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు**




**సూర్యాపేట,జూన్ 07,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సూర్యాపేటలోని టీఎస్ యుటిఎఫ్ భవన్ నందు టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జూన్ 12వ తారీకు నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పాఠశాలలు తెరిచినటికే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు అందజేయాలని, పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సర్వీస్ పర్సన్స్ ను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సప్లమెంటరీ బిల్స్ సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్స్, జిపిఎఫ్ రుణాలు ,పార్ట్ ఫైనల్స్ బిల్లులు ఆర్థిక శాఖ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి ,కె అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య జిల్లా కార్యదర్శిలు సిహెచ్ వీరారెడ్డి ,బి పాపి రెడ్డి ,ఎం నాగేశ్వరరావు, వి .రమేష్, ఎన్ సాంబయ్య పాల్గొన్నారు.



# ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

**దేవరకొండ,జూన్ 7,మనసాక్షి :**

వివిధ రంగాల్లో విశిష్ట సేవలను గుర్తించి సేవ రత్న జాతీయ అవార్డు -2024 అవార్డు పొందడం చాలా సంతోషం కలిగిస్తుందని కొర్ర కిషన్ నాయక్ తెలిపారు. శుక్రవారం వివిధ సంఘాలు మరియు రాజకీయ పార్టీలా నాయకుల ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతకు సన్మానించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దిగొండ ఎల్లేష్ మాదిగ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామావత్ రమేష్ నాయక్, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు రవి నాయక్, రూప్ల నాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కు అభినందించారు. ముందు ముందు మంచి సేవా కార్యక్రమాలు చేసి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని సూచించారు.

# అనుమానాస్పదంగా మతిస్థిమితం లేని వివాహిత మహిళా మృతి

**- కేసు నమోదు చేసి దర్యాప్తు**

**- దేవరకొండ సిఐ నరసింహులు**

**దేవరకొండ,జూన్ 07,మన సాక్షి :**



అనుమానాస్పద రీతిలో ఓ మాటిస్థిమితం లేని వివాహిత మహిళా మృతి చెందిన ఘటన దేవరకొండ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం సింగూటం గ్రామానికి చెందిన దుబ్బ శోభ (45) మతిస్థిమితం సరిగా లేకపోవడంతో రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి వెళ్ళలేదు.మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారని, శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డు పక్కన మురికి కాలువలో మహిళా మృతదేహం ఉందని స్థానికులు తెలిపిన సమాచారంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నామని, హత్య లేక ఆత్మహత్య వివరాలు సేకరించి, విచారించి, మతిస్థిమితం లేకపోతే కాలువలో పడి మరణించినట్లు నిర్ధారించి కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దేవరకొండ సిఐ నరసింహులు తెలిపారు.

# యువకుడి ఆత్మహత్య

**నల్లగొండ,జూన్ 7,మన సాక్షి:**



నల్గొండలోని బతుకమ్మ చెరువు బాట సమీపంలో రైలుకు ఎదురుకు వెళ్లి యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది.మృతుడు నల్గొండ మండలం చందనపల్లికి చెందిన కోరదల శివమణి(20) గా గుర్తింపు.ఆర్థిక ఇబ్బందులతో అగ్రికల్చర్ బీఎస్సీలో చేరేందుకు యువకుడి కుంగుబాటు అప్పుకోసం ప్రయత్నిస్తున్న తల్లిదండ్రులు మనస్థాపానికి గురై తండ్రికి ఫోన్ చేసి సూసైడ్ చేసుకున్న శివమణి.




# కన్నప్ప టీజర్ 14న విడుదల

**కేన్స్‌లో అద్భుత స్పందన వచ్చిందన్న మంచు**

అత్యంత భారీ నిర్మాణవ్యయం, అత్యాధునిక సాంకేతికతో రూపొందుతున్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప'. మంచు విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు కథానాయకుడు విష్ణు తెలిపారు. ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. 'కేన్స్‌లో అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత ఈ విషయాన్ని మీతో పంచుకోవడానికి ఎంతో థ్రిల్‌గా అనిపిస్తోంది. పురాణగాథ 'కన్నప్ప' మూవీ టీజర్‌ను జూన్ 14న మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఈ చిత్రానికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది. ఇక కన్నప్ప ప్రపంచంలోకి మిమ్మల్ని ఆహ్వానించకుండా ఉండలేను' అని పేర్కొన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు. అక్షయ్ ఈ చిత్రంలో శివుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. నందీశ్వరుడి పాత్రను ప్రభాస్ పోషించనున్నట్లు ప్రచారం సాగుతోంది. వీరితో పాటు మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అత్యధిక భాగాన్ని న్యూజిలాండ్‌లో చిత్రీకరించారు. ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది.



# శ్రుతి హాసన్ రిస్క్ రేంజ్ పెంచుతుందా?

కమల్ హాసన్ గారాల పట్టిగా తెరంగేట్రం చేసిన శ్రుతి హాసన్ ట్యాలెంట్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు మల్టీట్యాలెంటెడ్. నటిగా మ్యాకప్ వేసుకోవడానికి ముందే మ్యూజిక్ ఆల్బమ్స్ చేసింది. గాయనిగా, సంగీతంలోనూ మంచి పట్టు ఉంది. డబ్బింగ్ ఆర్టిస్ట్ గానూ పనిచేసింది. నటిగా మ్యాకప్ వేసుకున్న తర్వాత వాటికి దూరమైంది. తాజాగా తన కెరీర జర్నీని ఉద్దేశించి అమ్మడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఓవైపు సంగీతం..మరోవైపు నటనతోనూ సంతోషంగా గడుపుతోన్న రోజులివి. ఈ దశ నాకెంతో ప్రత్యేకమైనది. గడిచిన రోజులు కంటే ఇప్పుడే ఎక్కువగా రిస్క్ పనులు చేస్తున్నాను. ఇంకా చెప్పాలంటే గతం కంటే రిస్క్ రేంజ్ పెంచాను అనుకుంటున్నాను. ఇప్పుడు మరింత రెట్టింపు ఉత్సాహంతో ఆలోచించగలుగుతున్నాను. అంతే వేగంగా పనిచేయగలుగుతున్నాను. దీన్ని బట్టే నేను తీసుకునే నిర్ణయాలు కూడా అంతే సాహసోపేతంగా మారుతున్నాయి. జీవితంలో రిస్క్ తీసుకోవాల్సిన సమయం వచ్చినప్పుడు కచ్చితంగా తీసుకోవాల్సిందే. లేదంటే కొన్ని విషయాల్లో వెనుకబడే ప్రమాదం ఉంటుంది%-% అని తెలిపింది. అలాగే ఇటీవలే భారతీయుడు-2 ఈవెంట్ లో భాగంగా చెన్నైలో కమల్ హాసన్ ముందే సంగీత ప్రదర్శన ఇచ్చింది. ఆ సంతోషాన్ని పంచుకుంది. అందొక అందమైన అనుభవం. మా నాన్నని సంగీతంతో సత్కరించేందుకు ఆవేదుకకు ఆహ్వానించినందుకు గర్వంగా ఉంది. నా పాటల్ని ఎప్పుడూ మానాన్నతో పంచుకుంటా. కానీ అంతమంది జనాల సమక్షంలో పంచుకోవడం గొప్ప అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇక శ్రుతి హాసన్ కెరీర్ జర్నీ ఎలా సాగుతుందో తెలిసిందే. అమ్మడు వరుస విజయాలతో దూసుకుపోతుంది. అన్ని భాషల్లోనూ అవకాశాలు వస్తున్నాయి. ఇటీవలే సలార్‌తో పాన్ ఇండియాలో భారీ విజయం అందుకుంది. సలార్ -2లోనూ అమ్మడి పాత్ర కీలకం కానుంది. ప్రస్తుతం కొన్ని సినిమా షూట్లలో బిజీగా ఉంది.

# రామ్‌చరణ్ ఫ్యాన్‌గా మారిన అలెగ్జాండర్ అలెక్స్



గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ సంపాదించుకొని ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న అతి కొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో ఒకడు రాంచరణ్ . ఆర్ఆర్ఆర్ సినిమాతో వరల్డ్‌వైడ్‌గా అదిరిపోయే స్టార్ ఇమేజ్‌తో గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. రాంచరణ్‌కు ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు అభిమానులుగా మారిపోయారని తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో అమెరికన్ పాపులర్ డీజే బ్యాండ్ ది చైన్ స్మోకర్స్ చేరిపోయింది. ది చైన్ స్మోకర్స్ మెంబర్ అలెగ్జాండర్ అలెక్స్ ఓ షోలో ఈ విషయాన్ని చెప్పాడు. మీకు ఒకవేళ అవకాశమొస్తే ఏ బాలీవుడ్ లేదా భారతీయ నటుడితో పనిచేయాలనుకుంటున్నారు.. అని ది చైన్ స్మోకర్స్ మెంబర్ అలెగ్జాండర్ అలెక్స్ పాల్‌ను అడిగాడు యాంకర్. దీనికి రాంచరణ్ అని సమాధానం ఇచ్చాడు అలెక్స్ . ఆర్ఆర్ఆర్‌లో నమ్మశక్యం కాని యాక్టింగ్‌తో అదరగొట్టేశాడని అన్నాడు. ఈ కామెంట్స్‌తో రాంచరణ్ క్రేజ్ ఏ రేంజ్‌లో పెరిగిపోయిందో మరోసారి అర్థమవుతుంది. రాంచరణ్ ప్రస్తుతం ఆర్‌సి 15గా వస్తోన్న గేమ్ చేంజర్ షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నాడని తెలిసిందే. మరోవైపు బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16గా స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీని సుకుమార్ రైటింగ్స్-మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. దీంతోపాటు హోం బ్యానర్ సుకుమార్ రైటింగ్స్‌పై సుకుమార్ దర్శకత్వంలో ఆర్‌సీ 17లో కూడా నటిస్తు?న్నాడు.

# మోడీతో అకీరా..ఆనందం పట్టలేకపోతున్నా

**ఎమోషనల్ పోస్ట్ పెట్టిన రేణూదేశాయ్**

ఆంధ్ర ఎన్నికల్లో పవన్ కల్యాణ్ అఖండ విజయం సాధించినప్పటి నుంచి అకీరా తండ్రితోనే ఉంటున్నారు. అతడిని రాజకీయ ప్రముఖులకు పరిచయం చేస్తున్నారు పవన్. తాజాగా ప్రధాని మోదీని వీరు కలిసిన విషయం తెలిసిందే. దీనిపై తల్లి రేణు దేశాయ్ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.'నాకు మొదటి నుంచి భాజపా అంటే అభిమానం. మోదీ పక్కన నా కుమారుడిని చూస్తుంటే ఎంతో ఆనందంగా, ఎమోషనల్‌గా ఉంది. దానిని మాటల్లో వర్ణించలేను. మోదీ గారిని కలిశాక అకీరా నాకు ఫోన్ చేసి తన అనుభూతిని పంచుకున్నాడు. ఆయన చాలా గొప్ప వ్యక్తి అని. తన చుట్టూ ఓ పాజిటివ్ వైబ్ ఉందని చెప్పాడు' అని రాసుకొచ్చారు. తాజాగా జరిగిన ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి పవన్ తన కుటుంబంతో సహా హాజరయ్యారు. తన కుమారుడు అకీరాను సైతం దిల్లీకి తీసుకెళ్లారు. కూటమి నేతల భేటీ ముగిసిన అనంతరం మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా అకీరా ప్రధాని మోదీకి నమస్కరిస్తుండగా అతడి భుజంపై చేయి వేసి మోదీ మాట్లాడుతున్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. వీటినే ఇన్‌స్టాలో రేణూ దేశాయ్ పంచుకున్నారు.




# విదేశాల్లో కల్కి క్రేజీ అదుర్స్ విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల బుకింగ్




సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓవర్సీస్‌లో ఈ సినిమా జూన్ 26నే విడుదల కానుంది. అక్కడ దీని అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. విదేశాల్లో ఈ చిత్రాన్ని 124 లోకేషన్లలో విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు 116 థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా ఒక్కరోజులోనే 4933 టికెట్స్ అమ్ముడయ్యాయి. త్వరలోనే థియేటర్ల సంఖ్య పెంచనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన తన బ్లాగ్‌లో షేర్ చేసిన ఓ అప్‌డేట్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. 'మరో బిజీ డే. నా అప్‌కమింగ్ సినిమాలోని పాటకు సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నాను. త్వరలోనే అది మీ ముందుకు రానుంది' అని తెలిపారు. దీంతో కల్కి (ఐజీ÷ఖతి 2898 ంఆ) పోస్ట్ ప్రొడక్షన్ పనులే అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రబృందం కూడా అమితాబ్‌కు సంబంధించిన కొత్త పోస్టర్‌ను పంచుకొని జూన్ 10న ట్రైలర్ రానున్నట్లు తెలిపింది. ప్రభాస్ (ఖసజీశితజీబ) సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# శంకర్, అజిత్ కాంబినేషన్ సూపర్



సినీ ఇండస్ట్రీలో అప్పుడప్పుడు కొన్ని క్రేజీ కాంబినేషన్స్‌కు సంబంధించిన వార్తలు తెరపైకి వస్తుంటాయని తెలిసిందే. ఇప్పుడలాంటి వార్తే ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ ఆ క్రేజీ కాంబో ఏంటనుకుంటున్నారా..? తల అజిత్‌కుమార్ , స్టార్ డైరెక్టర్ శంకర్. ఈ ఇద్దరు స్టార్ సెలబ్రిటీలు గత వారం చెన్నైలో కలిశారని, వీరి కలయికలో సినిమా వచ్చే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ సర్కిల్‌లో ఇంట్రెస్టింగ్ గాసిప్ ఒకటి హల్ చల్ చేస్తోంది. ఇద్దరి మధ్య చర్చలు సఫలమయ్యాయని, అన్నీ కుదిరితే త్వరలోనే గుడ్ న్యూస్ వినే టైం రాబోతుందని జోరుగా టాక్ నడుస్తోంది. దీనిపై ఏదైనా అప్‌డేట్ వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్. ఇదే నిజమైతే ఈ ఇద్దరి కాంబోలో రాబోతున్న తొలి ప్రాజెక్ట్ కానుంది. అజిత్‌కుమార్, శంకర్ ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. శంకర్ భారతీయుడు సీక్వెల్ కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఇండియన్ 2తోపాటు రాంచరణ్ నటిస్తోన్న గేమ్‌చేంజర్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాలు విడుదల తర్వాత మరి అజిత్ కుమార్ సినిమాపై ఏదైనా వార్త బయటకు వస్తుందేమో చూడాలంటున్నారు. అజిత్‌కుమార్ ప్రస్తుతం మగిజ్ తిరుమేని విద్యాముయార్చీ సినిమా చేస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అజిత్‌కుమార్ మరోవైపు గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో కూడా నటిస్తున్నాడు.

# సూపర్ మ్యాన్‌గా అరవింద్ కృష్ణ



టాలీవుడ్ యాక్టర్ అరవింద్ కృష్ణ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. అరవింద్ కృష్ణ హీరోగా నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఏ మాస్టర్ పీస్ . సుకు పూర్వజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తెలుగు సూపర్ హీరోగా వస్తోన్న ఈ సినిమా నుంచి నేనేంటో, నేనెవరో ఇదే.. గేమ్ ఆన్.. అంటూ లాంఛ్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ అప్‌డేట్ అందించింది అరవింద్ కృష్ణ టీం. పురాణాల నుంచి కొత్త సూపర్ హీరో ఉద్భవించాడు. టీజర్ లాంచ్ ఈవెంట్‌తో మాస్టర్‌పీస్ సూపర్ హీరో యూనివర్స్‌ను లాంఛ్ చేస్తోందంటూ టీజర్ అప్‌డేట్ అందించారు. తాజా లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో అరవింద్ కృష్ణ సూపర్ మ్యాన్‌గా అలరించబోతున్నట్టు ఇప్పటికే విడుదల చేసిన లుక్స్ చెబుతున్నాయి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.